# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 544 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :సోమవారం07 ఏప్రిల్ 2025

DIGITAL EDITION


# అయోధ్యలో అపురూప ఘట్టం..

## బాల రాముడి నుదిటిపై సూర్య తిలకం దిద్దిన వేళ..



ప్రజా గొంతుక డెస్క్ రాముడి జన్మస్థలంగా ప్రసిద్ధిగాంచిన అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. అయోధ్యలో కొలువుదీరిని బాలరాముడి సన్నిధిలో భక్తుల కోలాహలం నెలకింది.శ్రీరామ నవమి సందర్భంగా అయోధ్య లోని శ్రీ రామ జన్మభూమి మందిరంలో జరిగిన ఆ అపురూప దృశ్యాన్ని చూసిన భక్తులు పరవశించిపోయారు..శ్రీరామనవమి తిథి రోజున సరిగ్గా మధ్యాహ్నం 12గంటల సమయంలో ఆ బాల రాముడి నుదిటిపై సూర్య తిలకం పడింది. ఈ అపూర్వ సన్నివేశం నిజంగానే అద్భుతంగా కనిపించింది భక్తులకు మధ్యాహ్నం 12 గంటలకు సూర్యకిరణాలు బాల రాముడి నుదిటిపై ప్రకాశిస్తూ.. సుమారు 4 నిమిషాల పాటు అలాగే దర్శనమిచ్చింది. ఇదంతా చూసిన భక్తులు ఆనందంతో పాటు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

# సామాన్యుడి ఇంట్లో సీఎం భోజనం..




ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేశారు. శ్రీ రామనవమి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాకలో ఆయన పర్యటించారు.మేరకు లబ్ధిదారుడు శ్రీనివాస్ కుటుంబ కష్టసుఖాల గురించి సీఎం రేవంత్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఇక ఉదయం భద్రాచలంలో నిర్వహించిన సీతా రాముల కల్యాణోత్సవానికి హాజరైన సీఎం స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన విషయం తెలిసిందే.అక్కడి సన్న బియ్యం లబ్ధిదారుడు శ్రీనివాస్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో కలసి సీఎం రేవంత్ రెడ్డి సహపంక్తి భోజనం చేశారు. అలాగే సీఎం వెంట వెళ్లిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు కూడా అక్కడే సీఎంతో కలిసి భోజనం చేశారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం ఉత్తమ్ కుమార్ రెడ్డి మార్చి 30న ప్రారంభించిన విషయం తెలిసిందే. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ లో ఏర్పాటు చేసిన సభలో ఈ స్కీంను ప్రారంభించారు. అయితే రాష్ట్రంలో ఏప్రిల్ నెల నుంచి సన్నబియ్యం పంపిణీ ప్రారంభవుతుందని సీఎస్ శాంతి కుమారి తెలిపిన విషయం విదితమే. అలాగే దాదాపు 10 లక్షల కొత్త రేషన్‌కార్డులు జారీ కానున్నాయని ఆమె పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీ వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు భారం పడుతుందని చెప్పారు. ధనవంతుల లాగే పేదవారు కూడా సన్నబియ్యం తినాలని కోరుతున్నారని చెప్పారు. గత ఏడాది 1.56 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తిని సాధించినట్లు తెలిపారు. దేశంలో ఎక్కువగా వరి పండించిన రాష్ట్రంగా తెలంగాణ ఉందని.. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇంత భారీగా వరి ఉత్పత్తి జరగలేదని చెప్పుకొచ్చారు. సన్న బియ్యం పండిస్తే బోనస్ కూడా అందిస్తున్నామని తెలిపారు.

## చరిత్ర సృష్టించిన పంబన్ వంతెన

ప్రజా గొంతుక డెస్క్ మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సీ బ్రిడ్జి ప్రారంభోత్సవానికి రెడీ అయింది. తమిళనాడులోని పంబన్ కొత్త బ్రిడ్జిని ఇవాళ ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు.తమిళనాడులోని రామనాథపురం జిల్లాలో రూ.535 కోట్లతో అధునాతన సాంకేతిక విధానంతో నూతనంగా ఈ బ్రిడ్జిని నిర్మించారు. లేటెస్ట్ టెక్నాలజీతో ఈ బ్రిడ్జిని ఆర్ వి ఎన్ ఎల్అనే సంస్థ నిర్మించింది.పంబన్ బ్రిడ్జిని 1914లో ప్రారంభించారు. 2022లో డిసెంబర్ లో మూసివేశారు. పాత బ్రిడ్జి మూసివేతతో రామేశ్వరం వెళ్లే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇక కొత్త బ్రిడ్జి అందుబాటులోకి రావడంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోనున్నాయి. పాత బ్రిడ్జిపై 30 నిమిషాలు ప్రయాణం పడుతుండగా.. కొత్త బ్రిడ్జిపై కేవలం 5 నిమిషాల్లోనే రైలు దూసుకెళ్లనుంది.






# దమ్ముంటే మోడీని ఒప్పించు..

ప్రజా గొంతుక డెస్క్ కేంద్ర మంత్రి అన్న సంగతి మర్చిపోయి దిగజారి మాట్లాడుతున్నాడని బండి సంజయ్ పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు.కాంగ్రెస్ పార్టీ , రేవంత్ సర్కార్ పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు స్పందించిన టీపీసీసీ చీఫ్.. సంచలన వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ కి దమ్ముంటే బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ ఒప్పించాలని సవాల్ చేశారు.అంతేగాక ఢిల్లీ పెద్దలకు భయపడే తెలంగాణ బీజేపీ నేతలు బీసీల ధర్నాకు మొహం చాటేశారని వ్యాఖ్యానించారు. రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ ఢిల్లీ పెద్దలకు గులాంగిరి చేశాడని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒంటరిగా పోటీ చేసే దమ్ము లేక బీఆర్ఎస్ తో బీజేపీ రహస్య ఒప్పందం చేసుకుందని ఆరోపణలు చేసిన ఆయన.. సొంతపార్టీ నేతలే బండి సంజయ్ వైఖరి పై గుర్రుగా ఉన్నారని దుయ్యబట్టారు. ఇక తాను కేంద్ర మంత్రి అన్న సంగతి మర్చిపోయి దిగజారి మాట్లాడుతున్నాడని, ఇకనైనా బాధ్యత గల కేంద్రమంత్రిగా వ్యవహరించాలని హితవు పలికారు.

# పర్యావరణాన్ని రక్షిద్దాం




ప్రజా గొంతుక డెస్క్ కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని రక్షించేందుకు అందరూ ఐక్యంగా నిలబడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. తాను ఓ రాజకీయ నాయకుడిగా కాకుండా సాధారణ పౌరుడిగా, ప్రకృతి ప్రేమికుడిగా అటవీ భూములతో పాటు వన్య ప్రాణులను సంరక్షించుకునేందుకు పోరాటం కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నట్లు లేఖలో రాసుకొచ్చారు.పర్యావరణాన్ని కాపాడేందుకు ముందుకొచ్చిన విద్యార్థులు, పర్యావరణ ప్రేమికులు, మేధావులు, జర్నలిస్టులకు తాను కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

# అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం..

## పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి దంపతులు



ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రాల్లో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. భక్తులు శ్రీరాముని జన్మదినాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈ శుభ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 9 ఏళ్ల తర్వాత ఒక సంప్రదాయానికి మళ్లీ ప్రాణం పోశారు.తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో రామ నవమి సందర్భంగా ముఖ్యమంత్రి తరపున పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించడం ఒక ఆనవాయితీ. అయితే 2015లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ సంప్రదాయాన్ని ప్రారంభించారు. ఆ ఏడాది ఆయన స్వయంగా భద్రాచలం వెళ్లి రాములోరికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. కానీ ఆ తర్వాత ఈ సంప్రదాయం నిలిచిపోయింది.మళ్లీ తొమ్మిదేళ్ల తర్వాత నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ సంప్రదాయాన్ని కొనసాగించారు. ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి భద్రాచలం చేరుకుని శ్రీరామునికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు.తెలంగాణలో చారిత్రాత్మక ప్రాధాన్యత కలిగిన భద్రాచలం రామాలయానికి రేవంత్ రెడ్డి సానుకూల దృక్పథంతో మళ్లీ ఈ సంప్రదాయాన్ని ప్రారంభించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. భక్తులు, ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయాన్ని అభినందిస్తున్నారు.భద్రాచలంలో శ్రీరామ నవమి వేడుకలు ఎంతో వైభవంగా జరుగుతుండగా, ముఖ్యమంత్రి స్వయంగా వచ్చి రాములోరికి కానుకలు సమర్పించడం ఈ వేడుకలకు మరింత శోభను చేకూర్చింది. ఈ చర్య భక్తుల్లో మరింత భక్తి భావాన్ని నింపిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# కామ్రేడ్ బీటీ రణదీవే గారి 35వ, వర్ధంతి సిఐటియు మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య.

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



మర్రిగూడ మండల కేంద్రంలో కార్మిక ఉద్యమ నాయకుడు కామ్రేడ్ బిటి రణదీవే గారి 35వ ,వర్ధంతి సందర్భంగా మర్రిగూడ మండల చౌరస్తాలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన సిఐటియు మండల కమిటీ నాయకులు, సిఐటి జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ ,కార్మికుల హక్కుల రక్షణ కోసం కార్మిక వర్గం ఏకం కావాలని పిలుపునిచ్చారు. సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు కార్మిక ఉద్యమ నేత కామ్రేడ్ బిటి రణదీవే గారు దేశ కార్మికుల పట్ల కార్మిక హక్కుల కోసం వివిధ సమస్యలపై కార్మిక యూనియన్ సిఐటియు స్థాపించిన ఒక ఉద్యమ నేత బీటీ రణదీవే గారు మహానేత స్ఫూర్తితో కార్మిక సమస్యలను పరిష్కరించుకోవడానికి,అనేక పోరాటాలు చేసిన ఆ సంఘానికి సిఐటియు నాయకత్వం వహించి సంఘాన్ని నిర్మించిన గొప్ప నాయకుడు కార్మికుల కోసం పోరాటం చేయాలని బీటీ రణదీవే గారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నక్క నరసింహ ,మండల కమిటీ సభ్యులు లింగయ్య ,రైతు సంఘం మండల అధ్యక్షుడు కొట్టం యాదయ్య ,పంపు ముత్తమ్మ గారు ,గ్యార దుర్గమ్మ ,ఏర్కొండ రాఘవేంద్ర ,ఆయిల్ కృష్ణయ్య ,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మండల అధ్యక్షులు)గుడాల వెంకటేష్ కుల్కచర్ల,, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 45వ,ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కుల్కచర్ల మండల బీజేపీ అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరణం ప్రహ్లాద్ రావు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ నాటిన మొక్క నేడు మహా వృక్షంగా మారి భారత ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో అనేక గొప్ప గొప్ప సంఘటనలు నేరవేర్చారని అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కూడా పార్టీని ప్రతి గ్రామంలో మరింత పటిష్ట పరిచి సర్పంచ్, ఎంపీటీసీ,జడ్పీటీసీ లను గెలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ అడ్వైజరీ కమిటీ మెంబర్ ఘణపురం వెంకటయ్య,స్టేట్ కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య,మహిళ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్,బీజేపీ నాయకులు చంద్రలింగం,మోనాచారి,బిచ్చయ్య,భీమయ్య,కొండ అంజి,బీజేవైఎం పరిగి అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్,ఓబీసీ మోర్చా అధ్యక్షులు చలివేంద్రం మహేష్, గిరిజన మోర్చా అధ్యక్షులు మహేష్,పెర్మల వెంకటేష్,కాటన్ పల్లి ప్రవీణ్,పోమాల నరేష్,మాజీ ఎంపీటీసీ వార్వాల అంజిలయ్య, గాదె మల్లేష్,గోపాల్,ఘణపురం ఆంజనేయులు,కృష్ణయ్య, నర్సింలు,బైకాడి వెంకటేష్,దర్యా, శివ,శ్రీను,ధనుంజయ్,శివ సంతోష్, మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.







# "గ్రూప్ 1 సివిల్స్ లో సత్తా చాటిన వరంగల్ మండిబజార్ యువకెరటం"

"విలాయాత్ అలీ కి సన్మానం" ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్)

:గ్రూప్ 1సివిల్స్ లో సత్తా చాటిన వరంగల్ మండి బజార్ కు చెందిన విలాయత్ అలి ని సన్మానించారు. సీనియర్ జర్నలిస్ట్ ఇస్మాయిల్ జబీ మరియు కొండా దంపతుల వీరాభిమాని సయ్యద్ వసీమ్ సివిల్స్ లో స్టేట్ 86ర్యాంక్,జోనల్ క్యాటగిరి 1ర్యాంక్, స్టేట్ క్యాటగిరి 2ర్యాంక్ సాధించిన మొహమ్మద్ విలాయత్ అలీ కీ పూల దండ వేసి శాలువా తో సత్కరించి సన్మానించారు. మీరు ఉన్నత పదవులు,మరెన్నో ఉన్నత శిఖరాలు ఎదగాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు.

# బీటి రణదీవే ఆశయాలను కొనసాగిద్దాం

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):





కార్మిక ఉద్యమ నాయకులు సిఐటియు అఖిల భారత వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బిటి రణదీవే 35వ వర్ధంతి ని వరంగల్ జిల్లా సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉర్సు గుట్ట కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈసందర్భంగా సిఐటియు ముఖ్యఅతిథిగా సిఐటియు వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.సాగర్ ముక్కెర రామస్వామి పాల్గొని మాట్లాడుతూ,సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు 1970లో మొట్టమొదటి అధ్యక్షులుగా పనిచేశారని,భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు అని వారి కుటుంబం మధ్యతరగతి కుటుంబమని వారి తండ్రి ఆదాయపు పన్ను అధికారిగా పనిచేశారని కామ్రేడ్ బిటి రణదీవే పూర్తి పేరు బాలచంద్ర త్రయంబక రణదీవే ఆయన చిన్న నాటి నుండి చదువులో ముందున్నారని,చదువుతోపాటు రాజకీయాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వారి స్నేహితులకు రాజకీయాలు వివరించేవారని అన్నారు. మొదట టెక్స్ టైల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం,తర్వాత రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించారన్నారు. 1928లో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు అయ్యారని నాటి నుండి ఏఐటీయూసీ నాయకులుగా 1969 వరకు క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. 1947లో భారతదేశానికి స్వాతంత్రం వచ్చాక ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమంలో సంస్కరణ ధోరణి రావడం వల్ల కార్మిక వర్గానికి నష్టం చేసే ధోరణులు వచ్చాయని స్వాతంత్రం వచ్చాక కమ్యూనిస్టు ఉద్యమంలో పార్టీలో రెండు పెడదారులు ఉండడంవల్ల 1964 ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుండి సిపిఎం గా విడిపోవడం జరిగిందని,అయినా సిపిఎం వైపు నిలబడ్డ బి టి.రణధీవే సిపిఎం లోనే ఉంటూ ఏఐటియుసి లో చురుకుగా పని చేశారని కార్మికులకు వ్యతిరేకంగా యజమానులకు అనుకూలంగా ఉమ్మడి కార్మిక సంఘం లో పనిచేయడం సాధ్యం కానీ స్థితిలో 1970లో ఐక్యతా పోరాటమనే నినాదంతోనా సిఐటియు సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ ఏర్పడిందన్నారు. సిఐటియుకు మొట్టమొదటి అధ్యక్షులుగా 1970లో ఎన్నికయ్యారని అన్నారు. జౌలి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న కార్మికుల ఉద్యమ నాయకురాలు వివలా ని 1949లో వివాహం చేసుకున్నారని అన్నారు. 1979లో శ్రామిక మహిళల మహాసభలు నిర్వహించారని శ్రామిక మహిళల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని,దేశంలో సగభాగంగా ఉన్న మహిళలు ఉద్యమాల్లోకి రావాలని,వారిని ప్రోత్సహించాలని అన్నారు. వారి ప్రత్యేక సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కులం-మతం వ్యక్తిగతంగా ఉండాలి. కానీ కులం తో పాటు కులతత్వం ఉండరాదు. కుల ఉన్మాదం ఉండరాదని,మతం ఉండొచ్చు వ్యక్తిగతం మత ఉన్మాదం ఉండరాదని,కులం-మతం-లింగం స్త్రీ,పురుష తేడాలతో విడిపోతే కార్మికులు నష్టపోతారని యజమానులకు,పెట్టుబడిదారులకు,పాలకులకు లాభాలు కార్మిక వర్గానికి నష్టాలు కష్ట కాలం వస్తుందని ఐక్యత చీలకుండా ఉద్యమం నిర్మించాలని పిలుపునిచ్చారు. కులం- వర్గం- ఆస్తి సంబంధాలు అని పుస్తకాన్ని కామ్రేడ్ బి టి రణదివే రచించారు. వీటిని వారు జీవించినంత కాలం సోషలిజం స్థాపన కోసం కృషి చేశారని అనేక దఫాలు పోలీసులు అరెస్టులు జైలుకు వెళ్లడం జరిగిందని సంవత్సరాల తరబడి జైల్లో గడిపారని జైల్లో కూడా ఖైదీల సమస్య పరిష్కారం కోసం ఉద్యమించారు. ఖైదీలకు మార్క్సిస్టు తత్వశాస్త్రాన్ని క్లాసులు బోధించారు. కామ్రేడ్ బి టి రణదివే కు ఇచ్చే నిజమైన నివాళి మార్క్సిజం లేని నిజం మార్గంలో కార్మిక వర్గ రాజ్య స్థాపన కోసం పనిచేయడమే కార్మిక వర్గాన్ని ఐక్యంగా నిలబెట్టడమే కార్మిక వర్గాన్ని ఒక వర్గం గా ఐక్యం చేయడమే కామ్రేడ్ బి టి రణదివే కు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెంటయ్య ఎం.డి.మన్సూర్,యాకయ్య,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రణదీవే ఆశలను కొనసాగిద్దాం సిఐటియు జెర్రిపోతుల ధనంజయ

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



చండూరు మండల కేంద్రంలో సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బిటి రణదీవే (అసలు పూర్తి పేరు బాలచంద్ర త్రయంబక రణ దీవె )1970లో మొట్టమొదటి అధ్యక్షులుగా పనిచేశారు, స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు. బీటీ రణదీవే స్ఫూర్తితో సామాజిక న్యాయ సాధన కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు చండూరు మండల కన్వీనర్ జర్రిపోతుల ధనంజయ పిలుపునిచ్చారు. ఆదివారం సీఐటీయూ చండూరు మండల కమిటీ ఆధ్వర్యంలో చండూరు మార్కెట్ యార్డులో సిఐటియు వ్యవస్థాప అధ్యక్షులు కామ్రేడ్ రణదీవే 35వ, వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి సామాజిక న్యాయసాధన క్యా %శీ% పే యన్ భాగంగా ,ప్లే కార్డుతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మిక వర్గాన్ని కులాల పేరుతో, మతాల పేరుతో చీల్చి కార్పొ రేట్ శక్తులు మతదోపిడి కొనసాగిస్తున్నారని మనువాదాన్ని వ్యతిరేకిస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని మహిళల ,మైనార్టీల ,దళిత గిరిజనులపై జరుగుతున్న దాడులను ప్రతిఘటిస్తూ మనుషులంతా ఒక్కటే అంటూ లేబర్ కోడుపనులను రద్దు చేయాలని, సిఐటియు చండూరు మండల కన్వీనర్ ధనంజయ తెలిపారు. అఖిలభారత కమిటీ మేరకు అమరవీరుల స్ఫూర్తితో సామాజిక న్యాయం సాధించడం కోసం ఏప్రిల్ నెలలో 6 నుండి 14 వరకు సామాజిక న్యాయ సాధన క్యాంపియన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రైవేట్ రంగ ల లో రిజర్వేషన్ కల్పించాలని సిఐటియు పోరాడుతుందని తెలిపారు, 9వ ,తేదీన సామాజిక న్యాయ సంఘీభావానిది వసూలు, 10 న,కామ్రేడ్ విమలరణదీవే జయంతి ,11న మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి ,13న బైక్ ర్యాలీ ,14న,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి, ఈ వారోత్సవాల్లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు చిట్టిమల్లు లింగయ్య , ఎం ఎం.వెంకటేశం ,హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు కృష్ణయ్య ,సైదులు, కొంక బిక్షం, కొంక రాములు, సత్యనారాయణ , శేఖర్ ,వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం

ప్రజా గొంతుకు న్యూస్ /చౌటుప్పల్



భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ మండలంలోని ప్రతి గ్రామంలో బూత్ అధ్యక్షులచే బీజేపీ జెండా ఆవిష్కరణలినిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కైరంకొండ అశోక్ మండల అధ్యక్షులు మునుగోడు కన్వీనర్, దూడల బిక్షం గౌడ్,చినుకని మల్లేష్ యాదవ్ బాతరాజు సత్యం బాతరాజు సాయిలు శాగ చంద్రశేఖర్ రెడ్డి సప్పిడి లింగారెడ్డి కంది లక్ష్మారెడ్డి పొట్టబతినినామని నరేష్, రాపోలు సోమశేఖర్,వనం సురేందర్, కైరం కొండ పాండు,అల్మాస్పేట గౌతమ్, వర్కాల రఘురాం, కర్నాటి విటల్, జల్ల పాండు , జెల్ల విజయ్ కుమార్, కైరం కొండ పాండు,అల్మాస్పేట గౌతమ్, వర్కాల రఘురాం, కర్నాటివిటల్, జల్ల పాండు ,జెల్ల విజయ్ కుమార్, చిలువేరు రమాశంకర్, గడ్డం విశ్వనాథ్ బాబు, కొయ్యడ స్వామి గౌడ్, ఇమ్మడి ఈశ్వర్, పిస్కే సంజీవ,వర్కాల సాయికుమార్,గుర్రం శ్రీను, వర్కాల చంద్రమౌళి,ఊదరి ప్రసాద్,లవ కుమార్, సుధాకర్,తుకారం,గిరీష్ శ్రీకాంత్ పాలకూర్ల జంగయ్య గౌడ్, దిండు భాస్కర్,షాగా సంజీవ రెడ్డి మార్గం వెంకటేష్ నాటి శివతోర్పునూరి దయాకర్ సంతోష్ కుమార్ మిర్యాల కొంగరి వేణు కంది దాన్ రెడ్డి సుర్కంటి రవీందర్ రెడ్డి కంది మల్లారెడ్డి భాస్కర్ రెడ్డి కంకల భాస్కర్ కార్యకర్తలు బూత్ అధ్యక్షులు నాయకులందరికీ విజయవంతంగా ఆవిర్భావ దినోత్సవం నిర్వహించిన ప్రతిఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



# చలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):

మర్రిగూడెం మండలంలో మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ సభ తేదీ 15 /4/25న ,బీసీల ఐక్య వేదికను కోరుతూ హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో మన ఆలోచన సమితి ఆవిర్భావ సభను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సంస్థ సభ్యులు గడ్డం నరసింహ తెలిపారు.మర్రిగూడ మండల కేంద్రంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, కోడిచెర్ల గిరి ,కాశీనాథ్ ,పానగంటి రవి ,గోపి, తేజ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల కల్యాణానికి పుస్తె మెట్టెలు బహుకరించిన బండారి గంగాధర్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 6:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, చండీ గ్రామంలో సీతారాముల కళ్యాణానికి మహోత్సవానికి పుస్తె మెట్టెలు బహుకరించిన బీసీ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ గారు అలాగే ఆయనకు గౌరవంగా శల్వతో సన్మానం చేయడం జరిగింది. ఆ భగవంతుని ఆశీస్సులు నీపైన మీ కుటుంబం పైన ఎల్లవేళలా ఉండాలని చెంది గ్రామ పెద్దలు కోరుకోవడం జరిగింది. ఇలాంటి దైవ కార్యక్రమాలు చేయడం నాకు ఎంతో ఆనందనీయకరంగా ఉందని భావించారు.అలాగే చిన్న గొట్టుముక్కల గ్రామ శివారిలో కొలువుదీరినటువంటి శ్రీశ్రీశ్రీ సహకార ఆంజనేయ స్వామి దర్శించుకొని ఆలయం దగ్గర సీతారాముల కళ్యాణాన్ని మహోత్సవాన్ని కన్నుల విందుగా వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజిఆర్ యువ కిరీటం బండారి సాయికిరణ్ బిజిఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు, పెద్దపులి వినయ్, పిల్లి మణికంఠ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమమా.?

లేదా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమమా.?
వలిగొండ ఏప్రిల్ 6 ప్రజా గొంతుక ప్రతినిధి




పేద ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేసే రేషన్ బియ్యం ప్రభుత్వం అధికార యంత్రాంగం లేదా ప్రజా ప్రతినిధులు పంపిణీ చేయాలి కానీ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం లాగా అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మండల జిల్లా రాష్ట్ర నాయకులు ప్రారంభోత్సవాలు చేయడం ఏమిటని టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు దేగల పాండు యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తీవ్రంగా ఖండించారు దీనిపై అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయాలు చేసుకోవాలి కానీ ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు కాని వారు ప్రారంభోత్సవాలు చేయడం ఎక్కడైనా ఉన్నదా అని ఆయన ప్రశ్నించారు వెంటనే అధికార యంత్రాంగం చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు

# చౌటుప్పల్ నుంచి సంగెం వరకు డబల్ రోడ్డు నిర్మించాలి

బోదాసు నరేష్ డివైఎఫ్ఐ  మండల అధ్యక్షులు తీగుళ్ళ శ్రీనివాస్ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి




చౌటుప్పల్ మండలం డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ చిన్నకొండూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో చౌటుప్పల్ నుంచి సంగెం వరకు డబల్ రోడ్డు నిర్మించాలినీ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. చౌటుప్పల్ నుంచి నిత్యం భువనగిరి కి వెళ్లే రహదారి గుంతల మయంగా నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా గాని అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు రోడ్డు పనులు ప్రారంభించి రోడ్డు ఇరువైపులా గుంతలు తీసి వదిలేసిన పరిస్థితి ఉంది తక్షణమే చౌటుప్పల్ నుంచి భువనగిరికి వెళ్లే రహదారిని డబుల్ రోడ్డు గా నిర్మించాలని డిమాండ్ చేశారు చేయని యెడల ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు గండని లక్ష్మీపతి ,నరేష్ ఎస్ఎఫ్ఐ గ్రామ శాఖ కార్యదర్శి చింతల మణికంఠ, నాయకులు మేకల అభి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

ప్రజా గొంతుక /మల్యాల



భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మల్యాల మండలంలో అన్ని గ్రామాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మల్యాల మండలాధ్యక్షుడు గాజుల మల్లేశం మాట్లాడుతూ దేశంలో ఉన్న అట్టడుగు స్థాయి ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అదే విధంగా నరేంద్ర మోడీ గత 11 సంవత్సరాలుగా అనేక పథకాలు దేశంలో ఉన్న అట్టడుగు స్థాయి ప్రజలకు అందే విధంగా కృషి చేస్తున్న ప్రభుత్వం నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అడుగడుగున భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అడ్డుకోవాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను పక్కదారి పట్టిస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మేము ఇస్తున్నామని చెప్తున్నా సన్నబియ్యం కేంద్ర ప్రభుత్వం నిధులతో  తెలంగాణ రాష్ట్రంలో ఈ సన్న బియ్యం పంపిణీ జరుగుతుంది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మేమే ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటుంది. దీనిని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ప్రతి గ్రామంలో ప్రతి బూత్ స్థాయి లోకేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని ప్రజలకు వివరించాలని కోరడం జరిగింది. మల్యాల మండల కేంద్రంలో ఉన్న అన్ని గ్రామాలలో భారతీయ జెండా ఆవిష్కరించి భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు.

# ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో భక్తులకు పానకం,

## వడపప్పు, మజ్జిగ, మంచినీరు, పుచ్చకాయ ముక్కలు వితరణ

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీరామనవమి సందర్భముగా భద్రాచలం కు లక్షలాదిమంది భక్తులు శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణము చూసి తరి %శీ%చుటకు దేశం నలుమూలల నుండి భక్తులు భద్రాచలం వచ్చారు. వచ్చిన భక్తులకు భద్రాచలంలోని పాత ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా ఉన్న ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయం ముందు శ్రీ సీతారామ చంద్రుని చిత్రపటానికి శ్రీ తుమ్మలపల్లి ధనేశ్వర రావు, చల్లగుల్ల నాగేశ్వరరావు. ఎం వి ఎస్ నారాయణ, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు పూల దండలు వేసి కొబ్బరికాయలు కొట్టి పానకం వడపప్పు చల్లటి మజ్జగ ప్యాకెట్లు, చల్లటి మంచినీరు ప్యాకెట్లు, తియ్యటి పుచ్చకాయ ముక్కలు భక్తులకు ఇచ్చి ప్రారంభించారు.మధ్యాహ్నం సమయానికి ఆరు క్వింటాలు పుచ్చకాయలు, 3వేల మంచినీటి ప్యాకెట్లు,2000 మజ్జిగ ప్యాకెట్లు, ఐదు కేజీల వడపప్పు, 50 కేజీల బెల్లంతో పానకం తయారుచేసి భక్తులకు పంచారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు కేఎస్ఎల్వీ ప్రసాద్, డి కృష్ణమూర్తి, మాదిరెడ్డి రామ్మోహన్రావు, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, %వా%రాజబాబు, సుబ్బయ్య చౌదరి శ్రీరామ్ శెట్టి కృష్ణ, విష్ణు మలకల బద్రీనాథ్, శ్రీమతిదారనళిని, శ్రీమతి శిరీష, శ్రీమతి కళావతి, పాల్గొని భక్తులకు పంచారు.ఈ మొత్తం కార్యక్రమంలో దుర్గాప్రసాద్ డి వెంకటేశ్వర్లు కృష్ణయ్య, ఏఎస్ఐ సింహారావు, కాశయ్య, ఐలయ్య, టీ నాగేశ్వరరావు, వి రాంబాబు, కిషన్ రావు, నారాయణ రావు, కొండలరావు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివారం సంతకు వచ్చినవారికి అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మీకోసం మేమున్నాం టీం చర్ల వారి అధ్వర్యంలో నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం175 వ వారం  కార్యక్రమంలో భాగంగా.తిరుమల మెడికల్స్ ఎస్.ఎన్.పి వారి 30 వ వార్షికోత్సవం సంధర్భంగా బొగ్గవరపు శ్రీను చి"రుషిత జన్మదినోత్సవం సందర్భంగా తల్లిదండ్రులు యల్లమందల జగదీష్  భావన లు పంపిన వితరణలతో చర్ల లోని రౌతు నర్సింహారావు కాంప్లెక్స్ /తాళ్ళూరి గార్డెన్స్ వద్ద సుమారు 400 మందికి ఉచిత భోజనాలు పెట్టడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ ప్రతీ ఆదివారం చర్లలో జరిగే సంతకు వచ్చిన పేదలకు ఈ విధంగా సేవలందించడం ఎంతో పుణ్యకార్యమని తెలుపుతూ,ఈ మహా సంకల్పానికి సహకరిస్తూన్న అన్నదాతలందరికీ శతకోటి వందనాలు తెలియజేసారు.ఈ అన్నదాన కార్యక్రమంలో కూరగాయల వ్యాపారి అయిన బళ్లారి రవి ఉచిత అరటిపండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దొడ్డి సూరిబాబు,కొంగూరు నర్సింహారావు మాష్టారు,కొమరవరపు రవి, ఉమ్మలేటి మల్లికార్జునరావు, సొల్లంగి నాగేశ్వరరావు,ధనికొండ చిన్నారి,మాన్యం రవి,పరిశుద్ధం,భద్రం తదితరులు తమ తమ సేవలందించారు.

# మల్లికార్జున పాఠశాల 35 వ వార్షికోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్






చౌటుప్పల్ పట్టణంలోని మల్లికార్జున పాఠశాల యాజమాన్యం 35వ వార్షికోత్సవాన్ని ఘనంగా ఎస్ ఎం రెడ్డి గార్డెన్లో నిర్వహించారు.మారెపల్లి మల్లారెడ్డి గ్రామీణ వాతావరణంలో చదువు కొరకు ఎదుర్కొంటున్న సమస్యలు దృష్టిలో ఉంచుకొని అందరికి విద్యను అందించాలనే పట్టుదలతో మల్లిఖార్జున ఉన్నత పాఠశాలను 1990 లో స్థాపించారు. అనేక ఆటుపోటులు ఎదుర్కోంటు పాఠశాలను ప్రగతి పథంలోకి తీసుకెళ్తన్నారు ఎస్ ఎస్ సి పరీక్షలలో పలుమార్లు మండల స్థాయి, జిల్లాస్థాయి, మరియు రాష్ట్రస్థాయిలో రాణించి గౌరవాన్ని పొందారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తూన్నారు. 2021 – 22 విద్యా సం?లో తల్లిదండ్రుల మరియు శ్రేయోభిలాషుల కోరిక మేరకు విద్యానగర్లో ఒక బ్రాంచ్ని స్థాపించడం జరిగింది. ప్రతి విద్యార్థికి విజ్ఞానం, క్రమశిక్షణ, ఉత్తమ విలువలు అందించడం మా పాఠశాల ప్రత్యేకత. నూతన తరానికి అణుగునంగ సమగ్ర విద్యను, పాఠ్యాంశాల కృత్యాలను తల్లిదండ్రులకు తెలియపరుస్తున్నాము.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ మండల ఎసిపి మదుసూధన్ రెడ్డి ఎంఈఓ గురువా రావ్ విచ్చేశారు. ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు విద్య మరియు క్రమశిక్షణ గూర్చి పలు సూచనలు తెలియచేశారు.పాఠశాల కరస్పాండెంట్ మారెపల్లి మల్లారెడ్డి పిన్సిపల్ సుధీర్ విద్యానగర్ బ్రాంచ్ ప్రిన్సిపల్ తోట  లక్ష్మిదేవి పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, శ్రీయోభిలాషులు, పూర్వ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గోన్నారు.

# ముత్యంపేట ఘనంగా సీతారాముల కళ్యాణోత్సవం

ప్రజా గొంతుక/మల్యాల



మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం సీతారాముల కళ్యాణం గ్రామ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గ్రామంలోని రామాంజనేయ ఆలయ ఆవరణంలో ప్రత్యేక స్టేజి ఏర్పాటు చేసి ఘనంగా కళ్యాణ మహోత్సవం జరిపించారు. వందల సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. సీతారాముల కళ్యాణం మహోత్సవం కన్నుల పండగ సాగింది. కళ్యాణోత్సవ అనంతరం అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి సందర్భంగా అన్నదాన

-దాత ఇచ్చినవారు మల్లక్క గారి కృష్ణయ్య తండ్రి మల్లక్క గారి కర్రెన్న ,.
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6 (ప్రజా గొంతుక)



గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దాలోనిపల్లి గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా వచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా స్వామి కృపతో అన్నదాన కార్యక్రమం స్వయం శ్రీకృష్ణ స్వామి దేవస్థానం దగ్గర అన్నదాన కార్యక్రమ దాత మల్లక్క గారి కృష్ణయ్య తండ్రి మల్లక్క గారి కర్రెన్నలు అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని భావించి,ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. స్వామివారికి ఇచ్చిన మొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ నవమికి పూజకు వచ్చిన అర్చకులు గుడి అర్చకులు అన్నదాన కమిటీ సభ్యులు,స్వామి వారి పూజల్లో పాల్గొన్నారు.

# కడారికల్పనాయాదవ్ ఆధ్వర్యంలో బిజెపి జెండా ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం చౌటుప్పల్ మున్సిపాలిటీ 13వ వార్డులో అధ్యక్షురాలు శ్రీమతి కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. భారత రత్న మాజీ ప్రధాని శ్రీ అటల్ బీహార్ వాజ్పేయి మరియు లాల్ కృష్ణ అద్వానీ లచే 1980 ఏప్రిల్ 6 న భారతీయ జనతా పార్టీ స్థాపించబడింది. అని అన్నారు యొక్క కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ రామనగోని శంకర్, ఓబీసీ మోర్చా యాదాద్రి జిల్లా కార్యదర్శి దాసోజు భిక్షమాచారి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఉడుగు వెంకటేశం ,కట్ట కృష్ణ,కాసుల వెంకటేష్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కడారి ఐలయ్య యాదవ్, బండారు మహేందర్ రెడ్డి, బుడ్డ సురేష్,బాతరాజు సంజీవ, బూత్ అధ్యక్షులు సత్తిరెడ్డి , ఇటకాల దామోదర్ రెడ్డి అన్న మోని రాజేష్ ,మార్గం స్వామి, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# ప్రగతిసింగారంలో ఘనంగా సీతారాముల కళ్యాణం.

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 6 :



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కళ్యాణ మహోత్సవానికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దంపతులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోనెపల్లి రఘుపతి రెడ్డి దంపతులు దంపతులు హాజరై పట్టువస్త్రాలు సమర్పించి సీతారాముల కల్యాణ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు ఆ శ్రీరాముని చల్లని దీవెనలు ప్రజలందరి మీద ఉండాలని,సుఖ సంతోషాలతో వారి జీవనం కొనసాగాలని ఆ దివ్యమూర్తులను ప్రార్ధించడం జరిగిందని తెలిపారు.ఈ కళ్యాణ మహోత్సవ వేడుకలు ఇంత ఘనంగా గ్రామంలో నిర్వహించడానికి కృషిచేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# బోయ దేవేందర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయదేవేందర్ కుటుంబాన్ని పరామర్శించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.బోయ దేవేందర్ సతీమణి బోయ నవనీత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతుంటే అట్టి విషయం తెలుసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అపోలో ఆసుపత్రిలో చేర్పించి తమ సొంత ఖర్చులతో వైద్యం చేయించి ఇటీవల ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వచ్చిన బోయ దేవేందర్ సతీమణి ని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వారి సతీమణితో కలిసి ఇంటికి వచ్చి పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో పేదవారికి సన్న బియ్యం పథకం లబ్ధిదారుడు అయిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్ ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి కోమటి రాజగోపాల్ రెడ్డి మరియు వారి సతీమణితో కలిసి సన్నబియ్యంతో భోజనం చేసిన రాజగోపాల్ రెడ్డి దంపతులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అధిష్టాన నిర్ణయం మేరకు సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో ఎమ్మెల్యేలు మంత్రులు భోజనం చేయాలన్న కార్యక్రమంలో భాగంగా ఈరోజు లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేయడం సంతృప్తినిచ్చిందన్నారు. పేదలకు రెండు పూటలా కడుపునిండా భోజనం పెట్టే పథకం తెచ్చిన ప్రభుత్వం ఉన్నందుకు చాలా సంతోషం వ్యక్తం చేసే చేశారు.గతంలో దొడ్డు బియ్యం పెట్టినప్పుడు దళారులు రైస్ మిల్లర్లు మాత్రమే బాగుపడేవారు సన్నబియ్యం ద్వారా నిజమైన పేదలకు లబ్ధి చేకూరుతుంది. ప్రభుత్వం సన్న బియ్యం పండించేందుకు బోనస్ ఇస్తూ రైతులను ఇంకా ప్రోత్సహించాలని కోరారు. ఎవరు ఎన్ని అపోహలు సృష్టించిన రానున్న రోజుల్లో ప్రభుత్వం చెప్పిన హామీలన్నీ నెరవేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్ బోయ రామచంద్రం కడగంచి జనార్ధన్ కడగంచి వెంకటేశం చీరిక అంజిరెడ్డి ఉబ్బు వెంకటయ్య చింతల దేవరాజు రాచకొండ భార్గవ్ చింతల సాయిలు వీరమల్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# షాద్ నగర్ 9వ వార్డులో కన్నులపండువగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
ప్రజా గొంతుక /షాద్ నగర్



శ్రీరాముని జీవిత విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం. రామాయణం కేవలం ఒక ఇతిహాస కథ కాదని, అది జీవన సారాంశాన్ని, కుటుంబ వ్యవస్థ విలువలను ప్రతిబింబించే మహాకావ్యం అని అన్నారు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.షాద్ నగర్ పట్టణంలోని 9వ వార్డులో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో కన్నులపండువగా జరిగింది. ఈ మహోత్సవం సందర్భంగా మల్లికార్జున కాలనీ పార్క్ ప్రాంగణం అందంగా అలంకరించబడింది. అభిజిత్ లగ్నంలో జరిగిన ఈ కళ్యాణ ఘట్టం లో జీలకర్ర బెల్లం తలపై పెడుతూ, సంప్రదాయాలను పాటిస్తూ వేడుక సాగింది.కల్యాణోత్సవం సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను 9వ వార్డ్ సభ్యులు చేసిన తీరును ఎమ్మెల్యే శంకర్ కొనియాడారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన వార్డ్ ఇంచార్జ్ గోదా మాధవులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డు ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గోదా మాధవులు, మానపాటి ప్రదీప్ కుమార్, మంగులాల్ నాయక్, భవాని శంకర్, మాణిక్యం, పంతులు శశిధర్, సందీప్ గౌడ్, రంజిత్, అక్షయ్, షాబాద్ మల్లేష్, పాండు, చౌదూరు మాధవరెడ్డి, గుర్రంపల్లి మల్లేష్, ఆగిరి శ్రీనివాస్ యాదవ్, పురుషోత్తం, విట్యాల జగన్, లాలాపేట మధుసూదన్ రెడ్డి, ఎల్లంపల్లి రాజు, ఫోటో స్టూడియో వెంకటేష్, ప్రతాప్ రెడ్డి, రమేష్, టైలర్ రాము, బోయ ఆంజనేయులు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.9వ వార్డులోని వివిధ కాలనీల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేశారు.

# నర్కూడ అమ్మపల్లిలో శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

ప్రజల శ్రేయస్సు కోసం శ్రీరాముని ఆశీస్సులు కోరిన ఎమ్మెల్యే
ప్రజా గొంతుక/రంగారెడ్డి జిల్లా బ్యూరో

శంషాబాద్ మండలం నర్కూడ గ్రామంలోని ప్రసిద్ధ ప్రాచీన దేవస్థానమైన అమ్మపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరై స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఈ ప్రత్యేకమైన పర్వదినం అయిన శ్రీరామనవమి రోజు, రాముని అనుగ్రహంతో ప్రజల జీవితాల్లో కొత్త వెలుగు నిండాలని, సమస్త సమస్యలు తొలగిపోవాలని ఆకాంక్షిస్తున్నా. సీతారాముల శుభాశీస్సులతో ప్రతి ఒక్కరి హృదయం ప్రేమ, కరుణతో నిండి, సమాజ శ్రేయస్సు కోసం ప్రతి వ్యక్తి ఆదర్శంగా జీవించాలి” అని అన్నారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు నీరటి తన్విరాజ ముదిరాజు, నర్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చెర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, ఇతర స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# శ్రీ సీతారాములకళ్యాణవైభోగమే.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఏప్రిల్ 6:

మెదక్ జిల్లా.శివంపేట మండలం, కొంతాన్ పల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ అంగరంగ వైభవంగా జరగడం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో సీతారాముల లాంటి దాంపతులు శ్రీమతి శ్రీ చింతల విజయ – వెంకట్రాంరెడ్డి కళ్యాణ మహోత్సవంలో కూర్చోవడం జరిగింది ఆ సీతారాముల కళ్యాణం చూడడానికి భారీ ఎత్తున భక్తులు గ్రామ ప్రజలు రావడం జరిగింది.శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి పట్టు వస్త్రాలు మరియు మహా అన్నదాన కార్యక్రమం చేపించిన శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు చేతుల జరపడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ఆడపడుచులు, నాయకులు, సివిఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



శ్రీరామ నవమి పురస్కరించుకుని చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో రామాలయంలో మరియు చౌతుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో ఏంఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించి శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.అదేవిదంగా సంస్థాన్ నారాయణపురం మండలం గుడిమల్కాపూర్ గ్రామంలో రామాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామాలయానికి ప్రత్యేక పూజలు నిర్వహించడానికి వచ్చిన ఎమ్మెల్యే దంపతులను సన్మానించి ప్రతిమలను అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు.

# భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం..

బిజెపి మండల అధ్యక్షుడు బి.తిరుపతిరెడ్డి,

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6( ప్రజా గొంతుక):



మల్దకల్ మండలం నీలిపల్లి గ్రామంలో బిజెపి జెండా ఎగురవేసిన మల్దకల్ మండల అధ్యక్షుడు బి. తిరుపతి రెడ్డి ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బి. తిరుపతి రెడ్డి మాట్లాడుతూ...ఎందరో త్యాగధనుల పోరాటాల వలన భారతీయ జనతా పార్టీనేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిందని, గ్రామ గ్రామాన, వీధి వీధిన భారతీయ జనతా పార్టీ వికసించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కిషోర్, నర్సింహులు, బోయ నాగరాజు, బోయ గోపాల్, గవ్వాలి గోపాల్, బోయ లక్ష్మన్న, బోయ రామాంజనేయులు, బోయ ఈరన్న, బోయ వెంకటన్న తదితరులు ఉన్నారు..

# కమనీయంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 6:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, దొంతి గ్రామంలో ని శ్రీ వేణుగోపాల స్వామి మందిరంలో జరిపించిన సీతారాముల కళ్యాణ మహోత్సవం మరియు పల్లకి సేవ భక్తుల సందడితో బ్రహ్మాండంగా జరిగింది.ఇందులో ఆలయ ధర్మకర్తలు శ్రీమతి అరుణ రెడ్డి, సంజయ్ కుమార్ రెడ్డి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ఏప్రిల్ 12వ తారీకున జరిగే అంబేద్కర్ ఆలోచన పండుగ.

ర్యాలీ, సభను విజయవంతం చెయ్యండి,

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6 (ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా గట్టు మండలం, బల్గేర గ్రామంలో బల్గేర ప్రతాప్, బల్గేర మోజేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచన పండుగకరపత్రాలుఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాచర్ల ప్రకాష్, అంబేద్కర్ యువత గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# శ్రీ సీతారాము స్వామికి పల్లకి అందజేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 6:



మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయం అందాల రాముడు, అందరి దేవుడు, సీతారాముల కళ్యాణం మహోత్సవం సందర్భంగా శివంపేటకు గ్రామానికి చెందిన శేరిపల్లి.రాములు,(%వా%. రాములు) పల్లకి సేవను రామాలయా గుడికి బహుకరించడం జరిగింది.

# కమనీయంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 6:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, దొంతి గ్రామంలో ని శ్రీ వేణుగోపాల స్వామి మందిరంలో జరిపించిన సీతారాముల కళ్యాణ మహోత్సవం మరియు పల్లకి సేవ భక్తుల సందడితో బ్రహ్మాండంగా జరిగింది.ఇందులో ఆలయ ధర్మకర్తలు శ్రీమతి అరుణ రెడ్డి, సంజయ్ కుమార్ రెడ్డి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతా రామయ్య కళ్యాణం

ప్రజాగొంతుక (పాపన్నపేటఏప్రిల్ 6)





పాపన్నపేటలో ఆదివారం శ్రీరామనవమి వేడుక ఘనంగా జరిగింది.విశ్వనాథం శర్మ ఇంటి నుండి పాతూరు వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు పల్లకీ లో సీతా రామయ్య స్వామి ఊరేగింపు కన్నుల పండువగా సాగింది.వివిధ పూలతో సుందరంగా అలంకరించిన పాతూరు వెంకటేశ్వర ఆలయంలో సీతా రాముల కళ్యాణం కన్నుల పండువగా సాగింది.ఈ కళ్యాణ కార్యక్రమంలో భాగంగా ఏడుపాయల వనదుర్గమ్మ దేవస్థానం నుండి అర్చకులు శంకర్ శర్మ,సిబ్బంది సూర్య శ్రీనివాస్ గౌడ్ పట్టు వస్త్రాలు సమర్పించారు.గ్రామానికి చెందిన తూర్పు రాజారాం అలివేణి దంపతులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి సీతా రామయ్య స్వామిని దర్శించుకున్నారు.

# ఆదిశిలా క్షేత్రంలో ఘనంగా కళ్యాణోత్సవం

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారము సీతారాముని కళ్యాణం వైభవంగా జరిగింది. అర్చకులు రవి ఆచారి ఆధ్వర్యంలో కల్యాణాన్ని జరిపించారు.అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక వంశీయులు పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి తోపాటు చంద్రశేఖరరావు,సీనియర్ అసిస్టెంట్ రంగనాథ్ తోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి కి 50కోట్ల లిఖిత నామాలతో అభిషేకం

రామ నామమే శాశ్వతం: రామకోటి రామరాజు



శ్రీరామనవమి శుభ సందర్భంగా గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో ఆదివారం నాడు 50కోట్ల లిఖిత శ్రీరామ నామాలతో అద్దాల మందిరంలో కొలువైన శ్రీ సీతారాములకు ప్రత్యేకంగా అభిషేకించి అలంకరించారు. అనంతరం రామనామ స్మరణతో ప్రాంగణం మారుమ్రోగింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతు రామనామ స్మరణ చేస్తే ఆనందం లభిస్తుందని, ఆ నామంలో ఉన్న మంత్రశక్తి మనలో దుఃఖాల్ని సమూలంగా నాశనం చేసి ఆనందాన్ని ఇస్తుందన్నారు. రామకోటి వ్రాయని వారు శ్రీరామనవమి నుండి ప్రారంభించాలని కోరారు.

# తెలంగాణ రాష్ట్రంలో దక్షిణ వైపు ఉన్న జోగులాంబగద్వాలజిల్లాకి..

ఎయిర్పోర్ట్ అవసరమే అంటున్నారు.!!! గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6 (ప్రజా గొంతుక):



తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల్లో దక్షిణ వైపు ఉన్న జోగులాంబ గద్వాల జిల్లా కర్ణాటక ఆంధ్రప్రదేశ్ చత్తీస్గడ్ తెలంగాణ నాలుగు రాష్ట్రాల సరిహద్దు గద్వాల జిల్లా ఈ జిల్లా రెండు జీవనదులు ఉన్న గోదావరి కృష్ణ నట నడుమ నడిగడ్డ అదేక చరిత్ర ఉన్న గద్వాల భారతదేశంలోనే అతిపెద్ద సంస్థానం గద్వాల సంస్థానం అలాగే తిరుపతి వెంకట కవులు సన్మానించిన గడ్డ ఈ గడ్డ గద్వాల ఎంత ఘన చరిత్ర కలిగిన గద్వాలకు ఎయిర్పోర్ట్ ఉండాల్సిందే అంటున్నారు ఇక్కడ ప్రజలు ఒకవైపు ప్రజలు అంటున్నారు. ఆరోగ్యం విదేశీయ పర్యటన కోసం పోవాలన్న ప్రయాణ సౌకర్యానికి ఏర్పోర్ట్ అవసరమే అన్నారు.

# రామాలయం నందు ఘనంగా శ్రీ రామనవమి ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 6)సూర్యాపేట:

స్థానిక అంబేద్కర్ నగర్ రామాలయం నందు శ్రీ రామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం మూలవిరాట్టుకు అభిషేకం, విష్ణు సహస్రనామ పారాయణము, పూర్ణాహుతి, సుదర్శన హెూమం, ధ్వజారోహణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనంతో శ్రీ సీతారాముల కళ్యాణం కన్నులపండువగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు గుండా శ్రీధర్, కార్యదర్శి ఉప్పల సత్యనారాయణ, కోశాధికారి మానన్ స్వర్ణ సింగ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసవి యూత్ క్లబ్ వెంపటి రవితేజ ఆధ్వర్యంలో భక్తులకు బెల్లం పానకం అందజేశారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు, అన్న ప్రసాదం అందజేశారు.



# సీతారాముల అనుగ్రహంతో అందరికీ శుభాలు కలగాలి...

నియోజకవర్గంలోని జరిగిన శ్రీరామనవమి వేడుకలకు హాజరైన... . గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్అబాసు హనుమంతు నాయుడు బి. గద్వాల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6 (ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం లోని ధరూర్ మండలం మార్లబిడు గట్టు మండలం ఆలూరు,తుమ్మల చెరువు, గ్రామాలతో పాటు గద్వాల పట్టణంలోని నది అగ్రహారం, రాఘవేంద్ర కాలనీ పలు వార్డ్ లలో జరిగిన శ్రీశ్రీశ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో బాసు హనుమంతు నాయుడు పాల్గొన్నారు. అనంతరం,బాసు హనుమంతు నాయుడు ను కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.రాము నాయుడు,ఆలూర్ వెంకట్రాములు,తిమ్మారెడ్డి,రాజు నాయుడు,రాయపురం వీరేష్,బి మునిరెడ్డి ,జిరామ్రెడ్డి ,తిరుమలేష్నాయుడు,తుమ్మల చెరువు నర్సింహులు,బుడ్డన్న, జయన్న, హనుమంతు,ముని మౌర్య,ఆలూర్ శివయ్య,శ్రీనునర్సింహులు,మద్దిలేటి,నల్లగట్టురాముడు,రాజు,కామేష్,పార్టీ నాయకులు,కార్యకర్తలు, యూత్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం దంపతులు

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




రంగ రంగ వైభవంగా రాములోరి కళ్యాణం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో సీతారాము ల కళ్యాణ మహోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి ఆయన సతీమణి గీతతో కలిసి హాజరయ్యారు. స్వామి వారికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం లో అభిజిత్ సుముహూర్తమున శ్రీ సీతారాముల కళ్యాణోత్స వం అంగరంగ వైభవంగా కొనసా సాగింది. అశేష భక్త జనులతో మిథిలా స్టేడియం రామనామ స్మరణతో మారుమోగింది. ఇక తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున చైర్మన్ బీఆర్ నాయుడు భద్రాద్రి రాముడికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కళ్యాణోత్సవానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దంపతులు, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,దంపతులు, సీఎస్ శాంతికుమారి,దంపతులు హాజరయ్యారు. అంతకు ముందు శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సరేఖ సీఎస్ శాంతికుమారి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామ య్యార్ పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు.

# .ఘనంగా శ్రీరామచంద్రుడు సీతమ్మ వారి కళ్యాణ మహోత్సవం.

.-పాల్గొన్న గద్వాల ఎమ్మెల్యే. ధర్మాన్ని కాపాడేందుకు జీవితాన్ని త్యాగం చేసిన...మహోన్నత ప్రజా పాలకుడు శ్రీరాముడు. గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6( ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా కేంద్రంలోని పలు దేవాలయాలలో శ్రీరామనవమిని సందర్భంగా శ్రీరామచంద్రుడు సీతమ్మ వారి కళ్యాణ మహోత్సవం వేడుకలు భాగంగా గద్వాల పట్టణంలో పలు దేవాలయంలో రాంనగర్ లోని రామాలయం, రాఘవేంద్ర కాలనీలోని దేవాలయంలో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో, చింతల పేట ఆంజనేయ స్వామి దేవాలయం నది అగ్రహారం లోశ్రీ సీతారామ దేవాలయంలో ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను పొందడం జరిగినది. ఎమ్మెల్యేమాజీకౌన్సిలర్స్,నాయకులు కార్యకర్తలు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...ప్రజలందరికీ శ్రీరామనవమి శు భాకాంక్షలుశ్రీరామనవమి' హిందువులకు ఒక ముఖ్యమైన పండుగ. శ్రీరాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి, నాడు పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో అంటే మధ్యాహ్నం 12 గంటల వేళలో త్రేతాయుగంలో జన్మించాడు. ఆ మహనీయుని జన్మ దినమును ప్రజలు పండుగగా జరుపుకుంటారు. శ్రీరామనవమిని ప్రతిసంవత్సరం వేడుకగా జరుపుకుంటారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో ప్రతి గ్రామంలో దేవాలయం దగ్గర గా ప్రజలు సీతారాముల కళ్యాణం పచ్చడి పందిరిలో, పచ్చని తోరణాలతో మంగళ వాయిద్యాలతో వేదమంత్రాల సాక్షిగా ప్రజలందరి సమక్షంలో కన్నుల పండగ దేవుడు శ్రీరామచంద్రమూర్తి సీతమ్మ వారి కళ్యాణం వీక్షించడానికి అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. లోక కళ్యాణ కోసం ఎన్నో త్యాగాల కోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనది, భవిష్యత్ తరాలకు ఆదర్శ నీయమైనదిఆ సీతారాముల ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం గద్వాల నియోజకవర్గం రైతులు పాడి పరిశ్రమ, విద్యా, వైద్య, అన్ని రంగాలలో వ్యాపార సంస్థలు దినదిన అభివృద్ధి చెందాలి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, డైరెక్టర్స్, మాజీ, కౌన్సిలర్స్ మురళి , శ్రీను, నరహరి శ్రీనివాసులు, శ్రీమన్నారాయణ, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, జానకి రాములు, ఆలూరు రామయ్య శెట్టి, ధర్మ నాయుడు , తుమ్మల నర్సింహులు , గువ్వల గోపాల్, శ్రీనివాస్ యాదవ్, మోహన్ యాదవ్, దేవేందర్, బద్రి, ఆంజనేయులు, వీరేష్ ,రాజు , సవారన్న బాలు, పరుశురాముడు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# "అంబరాన్నంటిన శ్రీరామనవమి వేడుకలు"

వైభవోపేతంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం లోక కళ్యాణమే సీతారాముల కళ్యాణం – మోహనకృష్ణ భార్గవ ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ :



జిల్లా కేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీ,మూలబావి శ్రీ హనుమత్ రామనాథ సహిత శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రీ రామనవమి వేడుకలు అంగరంగ మహా వైభవోపేతంగా నిర్వహించారు. దేవాలయం భక్తజన రామనామ స్మరణతో మారుమ్రోగింది. ఆలయ కమిటీ సభ్యులు మరియు ప్రధానార్చకులు,ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ మోహనకృష్ణ భార్గవ ఆధ్వర్యంలో మూలమూర్తులకు ప్రాతఃకాల సేవాకాలం,ఆరాధనలతో మొదలైన వేడుకలు ధ్వజారోహణ,ఎదుర్కోల్లు ఉత్సవం,మండప ప్రవేశం,గణపతి పూజతో సీతారాముల కళ్యాణోత్సవం ప్రారంభమైనది. వేద పండితుల మంత్రోచ్చారణలు,భక్తుల రామనామ సంకీర్తనల నడుమ సుముహూర్తం జరిగింది. అనంతరం పుష్పమాలాంకరణ,కన్యాదానం, సీతారాముల గోత్ర ప్రవరలు, అక్షితారోపన,అష్టోత్తర శతనామార్చన,మహా భోగము, మహా నీరాజనము,మహా మంత్ర పుష్పము,అద్భుతమైన రీతిలో వైదిక పూజా క్రతువులను నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో భాగంగా మోహనకృష్ణ మాట్లాడుతూ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు,లోకాభిరాముడు అయిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఈ దేవాలయంలో భగవత్ సంకల్పం, స్వీయ కృషితో గత పదిహేను సంవత్సరాలుగా అత్యంత వైభవోపేతంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాముడి కృపాకటాక్ష వీక్షణాదులతో భక్తులు భోగభాగ్యాలు సుఖశాంతులతో వర్ధిల్లుతున్నారని,లోక సంరక్షణ,లోక కళ్యాణమే సీతారాముల కళ్యాణం అని,సకల ధర్మాలకు రాముడే నిదర్శనమని, మానవాళికి ఆదర్శమూర్తియను రాముడి గుణగణాలను కీర్తించారు. దేవాలయ గౌరవ అధ్యక్షులు గజ్జెల నర్సిరెడ్డి మాట్లాడుతూ కన్నుల పండువగా జరిగిన శ్రీ రామ నవమి వేడుకలను నిర్వహించిన అర్చకులకు, సహకరించిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అర్చకులు మహాదాశీర్వచనం అందించగా దేవాలయ కమిటీ అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో కందాడి యాదగిరి రెడ్డి,మల్లారెడ్డి,యెలసాని కృష్ణమూర్తి,రాంబాబు,జక్కా నర్సిరెడ్డి,ఉపేందర్ రెడ్డి,పాశం శ్రీశైలం,కుర్రెముల రాంప్రసాద్,కళ్లెం నాగరాజు,ఉమాకర్ రెడ్డి, వేణుగోపాల్,మధుసూధన్,సంజీవ పలువురు కమిటీ సభ్యులతో పాటుగా మహిళా భక్త బృందం అలివేలు,జ్యోతి, వరలక్ష్మి, శ్యామల,నాగమణి,కవిత తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సీత రాముల కళ్యాణమహోత్సవంలో పాల్గొన్న డికె.స్నిగ్ధా రెడ్డి .

లోక కళ్యాణం కోసమే సీతారాముల కళ్యాణం... గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6( ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా కేంద్రంలోని శ్రీరామ నవమిని పురస్కరించుకొని గద్వాల పట్టణంలోని 19వ వార్డు రాధ క్రిష్ణ కాలనీ లో జిల్లా అధ్యక్షుడు టి.రామాంజనేయులు ఆధ్వర్యంలో శ్రీ శివా రామాంజనేయ స్వామి దేవస్థానంలో ధరూరు మండలం నిలహళ్లి గ్రామంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కళ్యాణోత్సవాన్ని తిలకించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులతో కలిసి ప్రసాద వితరణలో పాల్గొన్నా డికె. స్నిగ్ధా రెడ్డి ఈ సందర్భంగా డికె. స్నిగ్ధా రెడ్డి మాట్లాడుతూ..సీతారాముల కళ్యాణం అనేది కేవలం దేవతల వివాహ మహోత్సవం మాత్రమే కాదు,ఇది మన సంస్కృతిలో, సంప్రదాయాల్లో ఒక గొప్ప అధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక. ధర్మ మార్గం, నిజాయితీ జీవితం, దాంపత్య పవిత్రత వంటి విలువలు ఇందులో బోధించబడతాయి. మంచి మార్గం, కుటుంబం ద్వారా సమాజానికి ధర్మ స్థిరత్వం ఏర్పడుతుంది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువతలో భారతీయ సంస్కృతి పట్ల గౌరవం పెరగాలి. రామాయణం మనకు జీవితానికి దిక్సూచి."ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువతలో భారతీయ సంస్కృతి పట్ల గౌరవం పెరగాలి. నేటి తరాలు దేవతల కథల్లో ఉన్న జీవన పాఠాలను అవగతం చేసుకోవాలి. సమాజం ముందుకు పోవాలంటే ధర్మ మార్గాన నడవాల్సిందే. మనకు దిక్సూచి లాంటి పాత్రను ఈ రామాయణం పోషిస్తోంది. ఈ భక్తి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన దేవస్థానం కమిటీకి, సహకరించిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకట రాములు, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు క్రిష్ణ వేణి , బిజెపి నాయకులు మీర్జా పురం రామచంద్ర రెడ్డి,దేవా దాస్ ,బలిగేర నల్లారెడ్డి ,శ్యామ్ రావ్,తరుణ్,స్పందన్ రమేష్,లడ్డు రాజు,తదితరులు ఉన్నారు.

# దివ్యాంగులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ

–ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా, పదవ తరగతి పాసైన దివ్యాంగులకు సువర్ణ అవకాశం.– గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6 (ప్రజా గొంతుక):

ఈ కంప్యూటర్ కోర్సులు 45 రోజుల ఉచిత వసతితో శిక్షణ ఇచ్చి జాబ్ కల్పించ బడును,మీ మిత్రులు నాల్గురు, ఐదుగురు కలసి ఉంటే ఒకే బ్యాచ్ లో పంపబడును మీ భవిష్యత్తును వెలుగులోకి తెచ్చే అద్భుత అవకాశం! రాష్ట్ర పరిధిలోని దివ్యాంగు లకు ఇప్పుడు 45 రోజుల ఉచిత కంప్యూటర్ శిక్షణతో మీ కెరీర్‌ను కొత్త దిశగా తీసుకు వెళ్లటానికి సువర్ణావకాశం. విద్యార్థులు, ఉద్యోగార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ శిక్షణలో ఎమ్మెస్ ఆఫీస్, డేటా ఎంట్రీ, అడ్వాన్సుడు ఎక్సెల్, పవర్ పాయింట్, ట్యాలి, రిటైల్ అకౌంట్స్, వంటి కోర్సులు అందు బాటులో ఉన్నాయి. 100% ప్రాక్టికల్ ట్రైనింగ్‌తో పాటు, సర్టిఫికేట్ కూడా అందించ బడుతుంది. ఉపాధి అవకాశాలను అందుకునే ఈ అద్భుత అవకాశాన్ని మిస్సవ్వకండి! ఇప్పుడే నమోదు చేసుకోండి. మరిన్ని వివరాలకు సంప్రదించండి:కె.జ్ఞానేంద్రాచారి ఎం.ఏ, బి. ఎడ్, కో–ఆర్డినేటర్ జోగులాంబ గద్వాల జిల్లా, 9490502526.,హెడ్ ఆఫీస్ :– %జూాణ=జు చీ+ూ, జుజ×ూ%, హైదరాబాద్, తెలంగాణ.





## చలి వేంద్రం ప్రారంభించిన

మాజీ. %గ్రూజ% వాకిటి. పద్మ అనంత రెడ్డి
వలిగొండ ఏప్రిల్ 6 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలంలోని అరూరు గ్రామంలో కసిరబోయిన లింగయ్య గోర్ల కాపరుల సహకార సంఘం అరూరు ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని వలిగొండ మాజీ జెడ్పిటిసి వాకిటి. పద్మా అనంతరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.ప్రతి సంవత్సరం ఏర్పాటు చేసె కార్యక్రమంలో %ణజజ% ఉపాధ్యక్షులు వాకిటి. అనంత రెడ్డి,గ్రామ శాఖా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నరసింహ, మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, గ్రామ శాఖా ఉపాధ్యక్షులు బండారు మహిపాల్ రెడ్డి, గుట్ట డైరెక్టర్ కరుణాకర్, పాల సంఘం డైరెక్టర్ రెబ్బస్ సత్తయ్య,కాంగ్రెస్ నాయకులు తుమ్మల శీనువాస్ చంద్రయ్య, చెమ్మయ్య , అంజయ్య చారి, పెంటయ్య, షరీఫ్, ఆకుల మచ్చగిరి,మని, సంపత్, వెంకటేష్, అర్జున్, ఉపేందర్ చారి, రెబ్బస్ నరసింహ కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు పానకం పంపిణి

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 6)సూర్యాపేట :



శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో గల రామాలయంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వీ104ఏ రీజియన్ -6 సూర్యాపేట వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో భక్తులకు పానకంను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సీతారాముల వారి కళ్యాణానికి వచ్చిన వందలాది మంది భక్తులకు పానకంను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు.గత కొన్నేళ్లుగా వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రటరీ యమా సంతోష్, క్యాబినెట్ ట్రెజరర్ వెంపటి శబరినాథ్, ఐపీసీలు గుండా శ్రీధర్, పబ్బతి వేణుమాధవ్, మిర్యాల వెంకటేశ్వర్లు, చింత వెంకన్న, తల్లాడ కృష్ణమూర్తి, కందిబండ సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ దేవాలయములో సీతారామచంద్రస్వామి రంగ రంగ వైభవంగా కళ్యాణం

ప్రజా గొంతుక ఏప్రిల్ 6 డివిజన్ ప్రతినిధి తిరందాసు వెంకటేశ్వర్లు
దేవరకొండ జిల్లా నల్గొండ





ఆంజనేయ దేవాలయంలో అంగరంగ వైభవంగా సీతారామచంద్ర స్వామి కళ్యాణం జరిగినది ఇట్టి కల్యాణాన్ని తిలకించడానికి వందలాది మంది భక్తులు తరలివచ్చినారు భక్తులకు తీర్థ ప్రసాదం కార్యక్రమం నిర్వహించినారు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండి ఆరోగ్యంగా జీవించడానికి లోక రక్షకుడైన శ్రీ సీతారామచంద్రమూర్తి కృప కలగాలని ఆయన వేడుకున్నారు కిల్లా బజారు ఆంజనేయస్వామి కమిటీ సభ్యులు , సిరం దాసు వెంకటేశ్వర్లు, ముసిని రమేష్, ఇదం రవి ,అప్పం అజయ్, గుండు కృష్ణ ,రాపోలు కృష్ణ, పులిజాల వెంకటేశ్వర్లు' చిలుకూరి వెంకటేశ్వర్లు, నామమని అనీలు, ఉన్న అశోక్, సభ్యులు పాల్గొన్నారు

## మల్లారంలో కన్నుల పండుగగా సీతారాముల కల్యాణం

అన్నదానాన్ని నిర్వహించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి..
ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర మల్లారం గ్రామం లో శ్రీరామ నవమి వేడుకలు మండల పరిధి మల్లవరం గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో భక్తులు ఎంతో వైభవంగా నిర్వహించారు.శ్రీరామ నవమి వేడుకల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మందడపు రాణి కుటుంబ సమేతంగా సీతారాముల కళ్యాణంలో పాల్గొన్నారు.శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని వేద మంత్రోచ్ఛరణల మధ్య కన్నుల పండుగగా రాములోరి కల్యాణం జరిపారు.మధ్యాహ్నం 12: 2 గంటల ప్రాంతంలో భాజాభజంత్రీలు వేదమంత్రాలు ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు.మల్లారానికి సమీప గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు వేడుకలను తిలకించారు.అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి,మందడపు సుజాత, పారుపల్లి వెంకట కృష్ణ నిర్వహించిన అన్నదానంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం చోటు చేసుకుంది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కమిటీ సభ్యులు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.



## రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు.
ప్రజాగొంతుక (పాపన్నపేట ఏప్రిల్ 6)

ఆదివారం కలెక్టర్ పాపన్నపేట మండలం రామాలయం గుడి దగ్గర ఉన్న పౌరసరఫరాల శాఖ మండల్ లెవెల్ స్టాక్ పాయింట్ (గోడౌన్) ను పరిశీలించారు. గోడౌన్ లో నిల్వ ఉన్న బియ్యం నాణ్యతలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడి సెంటర్స్, హాస్టల్స్ సరఫరా చేసే బియ్యం, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ సంబంధిత వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కు సరిపడే బియ్యం , స్టాక్ ఉండే విధంగా సివిల్ సప్లై శాఖ ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై మండల లెవెల్ స్టాక్ పాయింట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం.. చౌడాపూర్ లో ఘనంగా వేడుకలు

మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు ప్రజా గొంతుక,చౌడాపూర్:





వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి,లాల్ కృష్ణ అద్వానీ లచే 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీ స్థాపించబడింది.అటల్ బిహారీ వాజ్‌పేయి భాజపా తొలి అధ్యక్షుడిగా నియమించబడ్డాడు.అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ పార్టీ వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందనీ,ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ అధ్యక్షులు బందయ్య,చౌడాపూర్ మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్,రామాంజనేయులు,మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు వెంకటేష్,మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మాసయ్య,మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు రమేష్,కొత్తపల్లి సీనియర్ నాయకులు రామచంద్రయ్య,ఆంజనేయులు,అశోక్,చాకల్ పల్లి సంతోష్,సురేష్,శంకర్ నాయక్,జయరాం నాయక్,బాల్రాజ్,జనార్ధన్,నర్సింలు,రఘు,చెన్నయ్య,రాము,కృష్ణ గౌడ్,చెన్నప్ప,పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఆఫీసర్స్ కాలనీలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్ట్ కేపీ మిత్రబృందం
ప్రజా గొంతుక/ షాద్‌నగర్ పట్టణంలోని ఆఫీసర్స్

కాలనీలోని అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించాయి. ఈ మహోత్సవాలను మాజీ కౌన్సిలర్ చెట్ల పావనీ నర్సింలు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు భక్తులకు కన్నులపండువగా సీతారాముల కళ్యాణాన్ని ప్రదర్శించారు. కళ్యాణ ఘట్టం అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై వేడుకను అత్యంత వైభవంగా చేసారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఖాజపాష (కేపీ), ఆర్ఐ వెంకట్ రెడ్డి, మధురాపురం మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, జర్నలిస్టు ధరంపాల్, పాటిగడ్డ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీరామనవమి రోజు జర్నలిస్ట్ కేపీ జన్మదినం కావడంతో, ఆయనను మాజీ కౌన్సిలర్ చెట్ల పావనీ నర్సింలు శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు





## డైవర్ల దాహార్తిని తీర్చేందుకు వాటర్ కూలర్ ఏర్పాటు అభినందనీయం

సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ జివిల్ నారాయణ
ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 6)సూర్యాపేట:

ఆర్టీసీ డిపో డ్రైవర్ల దాహార్తి తీర్చేందుకు వాటర్ కూలర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ జివిల్ నారాయణ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో విశ్రాంత ఉద్యోగి సుంకరి శ్రీనివాస్ కుమార్తె ఎన్ ఆర్ ఐ సుంకరి శ్రావ్య శ్రీ ఆర్థిక సాయంతో ఏర్పాటుచేసిన వాటర్ కూలర్లు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపోలో విధి నిర్వహణ వచ్చే డ్రైవర్లు, కండక్టర్లకు వేసవిలో ఈ వాటర్ కూలర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సిబ్బంది నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సీఐ సైదులు నాయక్, విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి సుంకరి శ్రీనివాస్, ఆర్టీసీ ఉద్యోగులు హరీష్, ఏకాంబరం, ఆర్.వి సింగ్, లచ్చయ్య, సాగర్, ఏం సైదులు, ఎండి జానీ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సీతారామ కళ్యాణోత్సవం..

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6 (ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా కేంద్రంలో శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో అంగ రంగ వైభవంగా జరిగిన సీతారామ కళ్యాణోత్సవం, ఈ కార్యక్రమానికి పట్టణంలోని వివిధ వార్డుల నుంచి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య సీతారాముల కళ్యాణం పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు .

## ప్రతి రేషన్ షాప్ లో ప్రధానమంత్రి మోడీ ఫోటో పెట్టాలి

ప్రజాగొంతుక న్యూస్/లింగాల ఘనపురం:



ప్రతి రేషన్ డీలర్ షాప్ ల వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్ర పటం పెట్టాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరపల్లి సతీష్ తెలిపారు. ఆదివారం లింగాల ఘనపురం మండలంలోని మాణిక్యపురం గ్రామంలో రేషన్ షాపు ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగాది నుంచి రేషన్ కార్డులు కలిగిన వారందరికీ ఉచిత సన్న బియ్యం కేంద్రం ఇస్తుంది అన్నారు. గత పది సంవత్సరాల నుండి కేంద్రం ఉచిత బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. అనంతరం ఆయన నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బంద ఆంజనేయులు,బీజేవైఎం ప్రోటోకాల్ కన్వీనర్ దూసర విజయకుమార్ గౌడ్,వడగం రాజేష్,రాగం భానుచందర్,వడగం కరుణాకర్,కడకంచి కొమరయ్య, వడగం హరీష్ ,నర్రా తిరుపతిరెడ్డి, గంగుల వినయ్,రాగం కరుణాకర్,తదితరులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీ తిమ్మప్ప స్వామికి బంగారు నామం వితరణ

గద్వాల జిల్లా ప్రతినిధి 6 (ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం మాధవవరం గ్రామానికి చెందిన కురువ జయరాములు సుజాత దంపతులు నాలుగు గ్రాముల బంగారు నామం బహుకరించారు. ఈ సందర్భంగా అర్చకులు రవి, వాల్మీకి పూజారులు దేవస్థానంలో పూజలు నిర్వహించి వారికి స్వామి వారి శేష వస్త్రం బహుకరించారు.

## కన్నుల పండుగగా సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 6:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన, అతి ప్రాచీన పురాతన దేవాలయ మైనటువంటి శ్రీ కోదండ రామస్వామి, దేవాలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం వేద పండితులు గ్రామ పురోహితులు శాస్త్రుల వామన్ శర్మ ఆధ్వర్యంలో, వేదమంత్రాలతో, భాజ భజంత్రీలతో కన్నుల పండుగగా, దీదివ్యమానంగా, శోభాయమానంగా నిర్వహించడం జరిగింది. అలాగే అన్నదాన కార్యక్రమాన్ని మండల ప్రెస్ క్లబ్ సభ్యులు అబ్దుల్ అజీజ్, వడ్ల గోవింద్, శెట్టిపల్లి వెంకటేష్, దొడ్ల సంతోష్, సానే ఆనంద్, షబ్బీర్, వడ్ల గణేష్,పబ్బ సందీప్, బుర్ర ఆంజనేయులు గౌడ్, శేరిపల్లి నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కల్యాణానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని పేద పండితులు వామన్ శర్మ ప్రారంభించడం జరిగింది.



## పలు గ్రామాలలో సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న...

జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ...
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6( ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా గద్వాల మండల పరిధిలోని గోనుపాడు, చెనుగోనుపల్లి గ్రామాలలోని రామాలయ దేవస్థానం నందు శ్రీశ్రీశ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ కళ్యాణ మహోత్సవంలోపాల్గొన్నారు. అతిధులను నిర్వహకులు, గ్రామస్థులు ఘనస్వాగతంపలికారు. అనంతరం అతిధులను నిర్వహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు, సీనియర్ పట్టణ, ఆయా మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాములోరి కళ్యాణం కమనీయం

మల్లెల శ్యామలమ్మ యాదిరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో... శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవ వేడుక   పెద్దపులి నాగారం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం భారీగా తరలివచ్చిన భక్తులు   ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)





రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.... శ్రీరామనవమిని పురస్కరించుకొని ఆదివారం శ్రీ హనుమాన్ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాన్ని స్వర్ణంగా సుందరంగా ముస్తాబు చేసి శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండుగలా చేశారు. పెద్దపులి నాగారం గ్రామంలో గత సంవత్సరం స్వామివారి కళ్యాణం నిర్వహించుటకు వేలంపాటలో... 4,60,000/-కు మల్లెల శ్యామలమ్మ యాదిరెడ్డి కైవసం చేసుకోవడం జరిగింది యొక్క కళ్యాణ మహోత్సవ వేడుకను మల్లెల శ్యామలమ్మ యాదిరెడ్డి, అంకన్న గారి శ్వేతా రెడ్డి, మహిపాల్ రెడ్డి,(కూతురు అల్లుడు) (కొడుకులు కోడళ్ళు) మల్లెల శరత్,రెడ్డి శ్వేతా రెడ్డి, మల్లెల పవన్,రెడ్డి శిరీష రెడ్డి, యొక్క కళ్యాణ మహోత్సవ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది గ్రామ ప్రధాన అర్చకులు మాడుగుల వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఈ కళ్యాణ మోస వేడుక నిర్వహించడం జరిగింది ముఖ్య ఆహ్వానితులుగా కుండే వెంకటేష్, మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ మాజీ ఎంపీపీ, బండారి లింగం ముదిరాజ్, మంచే పాండు యాదవ్ సింగల్ విండో చైర్మన్, కావలి దశరథ మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ మహేశ్వర్ మండల్ మాజీ అధ్యక్షులు, ఈదుల సుమిత్ర రామ్ రెడ్డి మాజీ సర్పంచ్, జెల్లా.అంజమ్మ శ్రీశైలం గౌడ్ మాజీ ఎంపిటిసి, కుండే కిష్టయ్య మాజీ ఉపసర్పంచ్, కుండే.కుమార్ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, వస్తు రూపంలో సహకరించిన దాతలు టింగ్లీ కార్ కిషన్ జి, టింగ్లీకర్ హీరోలాలజి, మహేష్ జి, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది చాపల నవీన్ ప్రవీణ్ కుమార్ లు పుస్తె మెట్టలు చేయించడం జరిగింది యాదగిరి నరసింహ ముదిరాజ్ పట్టువస్త్రాలు సమర్పించడం జరిగింది. కుండే రాజు ముత్యాల పందిరి వేయించడం జరిగింది. హౌసుల లక్ష్మమ్మ వెంకటాచారి. మైక్ సెట్ మరియు డీజే ఏర్పాటు చేయడం జరిగింది. ఈదుల రాఘవేందర్ రెడ్డి దేవాలయానికి శాశ్వత మైక్ పుంగలు వేయించడం జరిగింది సామ రాజిరెడ్డి ఎయిర్ కూలర్స్ పెట్టించడం మంచే పాండు యాదవ్ దేవాలయానికి పూల అలంకరణ విజయ రామ సాయి భద్రం, దేవత మూర్తుల చిత్రపటాలు, బండారి లింగం ముదిరాజ్, మంచినీళ్లు బాటిల్స్, కావలి దశరథ మాజీ సర్పంచ్, వీడియోగ్రఫీ మరియు స్క్రీన్ లా ఏర్పాటు, హిరణ్య బహు జాహ్నవి మిత్ర విందా, జెండలు కాషాయ తోరణాలు, అమీర్పేట యాదగిరి ముదిరాజ్ దేవాలయ కమిటీ చైర్మన్ కరపత్రాలు, శ్రీ హనుమాన్ దేవాలయ కమిటీ అమీర్పేట యాదగిరి ముదిరాజ్ చైర్మన్, గణపురం మహేందర్ ముదిరాజ్ వైస్ చైర్మన్ మాజీ వార్డు సభ్యులు, ప్రధాన కార్యదర్శి బొమ్మ దేవేందర్ గౌడ్, కోశాధికారి బూర్గుల శ్రీశైలం, సలహా దారులు చాపల ప్రవీణ్ ముదిరాజ్, ఆయిల శివకుమార్ గౌడ్, గాజులపల్లి నరసింహ మాజీ వార్డ్ సభ్యులు, ఆయన రాజు మహిపాల్ గౌడ్, కొర్ర రాజు నాయక్, ఆయిలా రమేష్ గౌడ్, మంచే కార్తిక్, నత్తి రాఘవేందర్, భాగం కృష్ణ, భజన మండలి సభ్యులు కుండే పెంటయ్య, దార సత్తయ్య, యాదగిరి నరసింహ, గణపురం కుమార్, కుండే ఈశ్వరయ్య, పల్నాటి యాదయ్య, ఆయిల యాదయ్య గౌడ్, కుమ్మరి రాములు, ఆయన ప్రభు గౌడ్, కావలి రమేష్, యాదగిరి వెంకటేష్, దార.అంజయ్య, బూర్గుల జంగయ్య, పాతర్ల రాజు,చాపల బాలరాజ్ ముదిరాజ్, కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు కాశగోని శ్రీకాంత్ గౌడ్ నందు పల్లి, దేశపగా కళావతి కిష్టయ్య మాజీ సర్పంచ్ నందిపల్లి, ఈదుల సుమిత్ర రామిరెడ్డి మాజీ సర్పంచ్, పసుపుల పాండు బూరుగుల నవీన్ కుమార్ చిత్తూరు మూర్తి మేస్త్రి పసుపుల శేఖర్ బళ్ళు మహేందర్ దాసరి అమీర్పేట రాములు ఆయిల వెంకటయ్య గౌడ్, పల్నాటి యాదయ్య, వర్కల సాయిరాజ్ గౌడ్ నిడదవోలు గంగాధర్ మంచే కృష్ణయ్య యాదవ్ విద్యా వికాస్ స్కూల్ కొండే సురేష్ శ్రీ దుర్గా రియల్ ఎస్టేట్ చేన్న సంజీవ, కుమ్మెర యాదిరెడ్డి, కుమ్మెర సంతోష్ రెడ్డి కుమ్మెరా దర్శన్ రెడ్డి కుమ్మెర వెంకటరెడ్డి కాట్రవ రాములు నాయక్ ఎన్టీఆర్ తండా బొమ్మ యాదయ్య గౌడ్ కమ్లికర్ శీను, బూర్గుల చిన్న యాదయ్య వర్కల పాండు గౌడ్, కుర్ర రాజు నాయక్ మాజీ వార్డు సభ్యులు, కొర్ర. హర్యానాయక్, ఆయిలా ఎర్ర యాదయ్య గౌడ్, గ్రామంలో ఉన్నటువంటి పెద్దలు చిన్నలు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది వచ్చే సంవత్సరానికి... శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక నిర్వహించుటకు... వేలం పాట 5 లక్షల రూపాయలకు మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి దశరథ శ్రీ సీతారాముల కళ్యాణం వచ్చే సంవత్సరం నిర్వహించబోతున్నారు దేవాదాయ శాఖ కమిటీ పెద్దపులి నాగారం



## శ్రీ రామ నవమి ఉత్సవాల్లో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరువు ఏప్రిల్ 6,

శ్రీ రామ నవమి సందర్భంగా పటాన్‌చెరు పట్టణ పరిధిలోని రమ్మందిర్, బండ్లగూడా, సింఫనీ, శ్రీ రంనగర్ కాలనీ, బీరంగుడా లోని సినర్జీ అపార్ట్మెంట్స్ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణోత్సవాల్లో మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ శ్రీ రామ నవమి పర్వదినం సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ పుణ్యదినం ప్రతి ఒక్కరికీ శాంతి, సౌఖ్యం, ఆనందం, ఆయురారోగ్యాలు ప్రసాదించాలనీ, ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలనీ శ్రీ సీతారాముల వారిని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు.ప్రతి ఏటా శ్రీ రామ నవమి సందర్భంగా పటాన్‌చెరు పరిధిలో నిర్వహించే కళ్యాణోత్సవాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయని, భక్తుల ఆస్తా, భక్తి పరిపూర్ణంగా కనిపించాయని ప్రిథ్వీరాజ్ పేర్కొన్నారు.



## చలో కలెక్టరేట్ బైక్ ర్యాలీ జయప్రదం చేయండి - మహేశ్వరం మండలం ఫ్యూచర్ సిటీ జేఏసీ

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రం నుండి రేపు అనగా తేదీ 07/04/2025, సోమవారం ఉదయం 10-00 గంటలకు మహేశ్వరం పోలీస్ స్టేషన్ క్రింది చౌరస్తా అంబేద్కర్ విగ్రహం నుండి బైక్ ర్యాలీ ప్రారంభమవుతుంది. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మేధావులు, యువకులు, విద్యార్థులు, కార్మికులు, రైతులు, వర్తక వ్యాపారస్తులు, అందరికందరూ అన్ని గ్రామాల నుండి బైక్ ర్యాలీతో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని కోరుచున్నాము.వత్తుల రఘుపతిమహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కర్రోల చంద్రయ్య సమావేశానికి ఉద్దేశించి మాట్లాడారు అధ్యక్షులు కర్నాటి మనోహర్, ప్రధాన కార్యదర్శి వర్కలగ్ యాదగిరి గౌడ్, దత్తు నాయక్,దర్శన్ యాదవ్, నరసింహా యాదవ్ సీతారాం నాయక్ రవీందర్ రెడ్డి దుడ్డు కృష్ణ యాదవ్, నరసింహా గౌడ్ సోషల్ మీడియా కన్వీనర్ శివ తదితరులు పాల్గొన్నారు



## శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### ప్రజల శ్రేయస్సు కోసం శ్రీరాముని ఆశీస్సులు కోరిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక/రంగారెడ్డి జిల్లా బ్యూరోశంషాబాద్ మండలం నర్కూడ గ్రామంలోని ప్రసిద్ధ ప్రాచీన దేవస్థానమైన అమ్మపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరై స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఈ ప్రత్యేకమైన పర్వదినం అయిన శ్రీరామనవమి రోజు, రాముని అనుగ్రహంతో ప్రజల జీవితాల్లో కొత్త వెలుగు నిండాలని, సమస్త సమస్యలు తొలగిపోవాలని ఆకాంక్షిస్తున్నా. సీతారాముల శుభాశీస్సులతో ప్రతి ఒక్కరి హృదయం ప్రేమ, కరుణతో నిండి, సమాజ శ్రేయస్సు కోసం ప్రతి వ్యక్తి ఆదర్శంగా జీవించాలి” అని అన్నారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు నీరటి తన్విరాజ ముదిరాజు, నర్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చెర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, ఇతర స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముత్యంపేట లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముత్యంపేట శాఖ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు జెండా ఎగరవేసి వేడుకలు చేసుకొని మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 6న ఆవిర్భవించింది. పార్టీ ఆవిర్భవించి 45 సంవత్సరాలు పూర్తికావొస్తోంది.కేవలం కొంతమంది వ్యక్తులతో, వేలాది మంది కార్యకర్తలతో అటల్ బిహారీ



వాజ్ పేయి నాయకత్వంలో ముంబైలోని చారిత్రాత్మక శివాజీ మైదానంలో బహిరంగ సభతో పార్టీ ఆవిర్భవించిందన్నారు. ఈ కార్యక్రమంలో సామ మైపాల్, పొనగంటి రమేష్, గుర్రం శ్రీధర్, పొనగంటి గౌతమ్ రాజ్, గౌరపల్లి మనోజ్, వేముల మణికంఠ, పొనగంటి రాఘవేంద్ర, చెట్పల్లి రోహిత్, చింతల తాడెం రాహుల్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఐలాపూర్ మాణిక్ యాదవ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం ఏప్రిల్ 6,తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్, ఈరోజు పటేల్ గూడా మరియు కిష్టారెడ్డిపేట్ పరిధిలోని గ్రామాలు, కాలనీలలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని, భక్తిశ్రద్ధలతో శ్రీరాముని దీవెనలు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరికి ఆయురారోగ్యాలు, శాంతి, సౌఖ్యాలు కలగాలని మాణిక్ యాదవ్, మనస్ఫూర్తిగా ప్రార్థించారు.వేదిక వద్దకు విచ్చేసిన ప్రజలు ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికి, భవిష్యత్తులో ఆయనకు రాజకీయ జీవితంలో మంచి విజయాలు కలగాలని ఆకాంక్షించారు.

## రామాజీపేటలో కన్నుల పండుగగా సీతారాముల వారి కళ్యాణం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రాయికల్ మండలం రామాజీపేట గ్రామ రామాలయంలో వేద పండితులు చెరకు మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు ఆదివారం నాడు ఘనంగా జరిగాయి. వేడుకల సందర్భంగా భక్తులు భారీగా ఆలయాలనికి తరలి వచ్చారు.వేడుకల కోసం ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్ది విద్యుత్ దీపాలతో అలంకరించారు. సీతారాముల కల్యాణం కోసం ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు భాజాభజంత్రీలు,



వేదమంత్రోచ్చరణాల మధ్య ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణం జరిగింది అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు టి జీవన్ రెడ్డి మాజీ జెడ్పీ చైర్మన్ దావవసంత సురేష్ ఆలయ చైర్మన్ కోలరాజు మాజీ సర్పంచి వాసవి రవి మాజీ ఎంపిటిసి బెజ్జంకి మోహన్ ఆకుల మహేష్ మాజీ ఉపసర్పంచి హరీష్ రావు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అర్చకులు వివిధ నాయకులు పాల్గొన్నారు



## సీనియర్ జర్నలిస్ట్ కేపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యువ నేతలు

### శాలువా కప్పి, పూలమాల వేసి సన్మానించిన కాంగ్రెస్ యూత్ నాయకులు

షాద్‌నగర్, ఏప్రిల్ 6 (ప్రజా గొంతుక ప్రతినిధి):ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఖాజా పాషా (కేపీ)కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాద్‌నగర్



అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎండి. ఆమేర్, విట్యాల యువ కాంగ్రెస్ నాయకుడు ఎండి. ఇస్సాక్ శనివారం ఆయన నివాసానికి చేరుకున్నారు. అనంతరం కేపీకి శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ు “మీడియా రంగంలో కేపీ చేస్తున్న సేవలు అపూర్వమైనవి. ఆయన అనుభవం యువ పాత్రికేయులకు మార్గదర్శకంగా నిలుస్తోంది” అని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ రాఘవేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, కొత్తపేట ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.



## సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కేంద్రమంత్రి

### కేంద్ర మంత్రివర్యులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి స్వగ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల్ తిమ్మాపూర్ గ్రామంలోని శ్రీ కోదండ రామాలయ ప్రాంగణంలో నిర్వహించినటువంటి శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి కుటుంబ సభ్యులతో హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి కోదండ రామాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు ప్రతాప్ అమరేందర్ రెడ్డి , గంగాపురం రాజేందర్ రెడ్డి, బిక్షపతి, మాజీ ఎంపీపీ మంద జ్యోతి పాండు, మాదారం రమేష్ గౌడ్, ఢిల్లీ వెంకటేష్ ముదిరాజ్, అశోక్ రెడ్డి, రాము బీజేవైఎం నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనత పార్టీ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుభారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మండల అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక సురేష్ ఆధ్వర్యంలో మండలంలోని రావినూతల బోనకల్ ఆళ్లపాడు రామాపుర గ్రామాలలో గల బూతులలో పార్టీ జెండా ఎగురవేసి జెండా పండుగ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు మౌనిక



సురేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ పతాక ఆవిష్కరణ చేసి అటల్ బిహారీ వాజ్పేయిని, అద్వానీ ని స్మరించుకోవడం జరిగింది 1980 ఏప్రిల్ 6న స్థాపించిన భారతీయ జనతా పార్టీ అంచలు అ%శీ%చల్లగా ఎదుగుతూ రెండు స్థానాల నుంచి 400 స్థానాల వరకు విస్తరించి దేశ విదేశాలలో భారత ఖ్యాతిని చాటి చెబుతున్న ప్రధాన మోడీని కీర్తిస్తూ భారతీయ జనతా పార్టీ అహర్నిశలు కృషి చేస్తున్నదని మహా నాయకుడు మన నరేంద్ర మోడీ అని తెలంగాణలో కూడా బీజేపీ ప్రభుత్వం రాబోతుందని తెలియజేయడం జరిగినది ప్రజలందరికీ ఆవిర్భావ దినోత్సవం శు భాకాంక్షలు మరియు నేడు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేయటం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లూరి సురేష్, ఓబిసి మోర్చ జిల్లా కార్యదర్శి జంపాల రవి, యువ మోర్చా మండల అధ్యక్షులు కాలసాని పరుశురాం, దొంతు రాధాకృష్ణ రామారావు రాంబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రంగ రంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం ఏప్రిల్ 6,రామచంద్రాపురం డివిజన్లో ఉన్న మందుముల శ్రీనివాస్ నగర్ కాలనీ లో ఉన్న శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ సీతరాముల కళ్యాణమహోస్తావ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆనవాయితీ ప్రకారం రామచంద్రాపురం డివిజన్ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ యాదవ్ నివాసం నుంచి కళ్యాణమహోస్తావ కోసం సీత,రామ,లక్ష్మణ,ఆంజనేయ స్వామి విగ్రహాలను మంగళ వాయిద్యాలతో డప్పు చప్పులతో పెద్ద ఎత్తున ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఊరేగింపు గా ఆలయ ప్రాంగణానికి తీసుకొచ్చిన స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ యాదవ్, తీసుకొచ్చిన విగ్రహాలతో సీతారాముల కళ్యాణం రంగ రంగ వైభవముగా ఆ సీతారాముల వారి కళ్యాణం నిర్వహించినారు,



## శ్రీ పాంబండ పుణ్యక్షేత్రలో ఘనంగా సీతారాముల కళ్యాణోత్సవం

దేవాలయ కార్యనిర్వాహణ అధికారి బాలనర్సయ్య, చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవేలికి చర్ల పరిధిలని శ్రీ పాంబండ పుణ్యక్షేత్రంలో దేవాలయ కార్యనిర్వాహణ అధికారి బాలనర్సయ్య, చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం సీతారాముల కళ్యాణం దేవాలయ కార్యవర్గ సభ్యుల సమక్షంలో అంగరంగ వైభవంగా ఆలయ ఆవరణంలో వేద పురోహితులు ఘనంగా కళ్యాణ మహోత్సవం జరిపించారు.వందల సంఖ్యలో భక్తులు,మహిళలు పాల్గొన్నారు.ఈ సీతారాముల కళ్యాణం మహోత్సవం కన్నుల పండగగా పాంబండ పుణ్యక్షేత్రలో రామ నామంతో ఘనంగా కొనసాగిందని తెలిపారు.ఈ కళ్యాణోత్సవ అనంతరం అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు,మహిళలు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.




## భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న కేంద్ర మంత్రి

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి మరియు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధిమహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బడంగ్పేట్ గ్రామంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి మరియు రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి



సహకారంతో నూతన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బిజెపి పార్లమెంట్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మరియు విశ్వేశ్వర్ రెడ్డి కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ రెడ్డి , కడారి జంగయ్య యాదవ్ , రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ నాయకులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దైవ చింతన కలిగి ఉండాలన్న సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం,ముచ్చర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని ఉట్లపల్లి గ్రామములో శ్రీశ్రీశ్రీ సీతారామలక్ష్మణ, ఆంజనేయ, శ్రీ శివపార్వతీ, నందీ గణపతి, సుబ్రహ్మణ్య, నాగ, నవగ్రహ, ధ్వజస్తంభ, శిఖర దేవతా విగ్రహప్రతిష్ఠా కార్యక్రమంలో ముఖ్యాతిథిగా పాల్గొన్న మాజీ మంత్రిమహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ :- ప్రతిఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలని,ఆ దేవుళ్ళ కృపకటాక్షాలు ఉట్లపల్లి గ్రామము, మహేశ్వరం నియోజకవర్గం తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి పై ఉండాలని కోరారు,సీతారామలక్ష్మణ, ఆంజనేయ, శ్రీ శివపార్వతీ, నందీ గణపతి, సుబ్రహ్మణ్య, నాగ, నవగ్రహ, ధ్వజస్తంభ, శిఖర దేవతా విగ్రహప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు..కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు...

– ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.



గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6(ప్రజా గొంతుక): శ్రీరాముడి జన్మదినమైన ఛైత్రశుద్ధ నవమిని హిందువులు అత్యంత వేడుకగా జరుపుకునే శ్రీరాముడు పండుగ, శ్రీ సీతారాముల కళ్యాణం శ్రీరామ నవమి రోజున అంగరంగ వైభవంగా సీతాముల కళ్యాణం జరుపుతారని, నేడు శ్రీరాముల కళ్యాణం సుఖ సంతోషాలతో జరుపుకోవాలని, సీతారాముల పవిత్ర బంధం, తరతరాలకు ఆదర్శమైనదని, సీతారాముల ఆశీస్సులు, జిల్లా ప్రజలు, రైతులపై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో విజయం సాధించే దిశగా ముందుకు వెళ్లాలని మనసార కోరుకుంటూ...గద్వాల జిల్లా ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు.



## శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే !

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) శ్రీ రామనవమి పండుగ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం, కందుకూరు మండలం, జైత్వారం గ్రామంలో శ్రీ " సీతారాముల కళ్యాణ వేడుకలలో "పాల్గొన్న గౌరవనీయులు మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డితో పాటు కందుకూరు బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,భక్తులు తదితరులు ఉన్నారు

## ఘనంగా జగదభిరాముని కళ్యాణ మహోత్సవం

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 6)సూర్యాపేట : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని 17వ వార్డు చింతలచెర్వులో మాజీ కౌన్సిలర్ బైరబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను



ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణ మంటపంపై అర్చకులు సునీల్ శర్మ రాములోరి కళ్యాణాన్ని జరిపించారు. మధ్యాహ్నం జీలకర్ర బెల్లం సీతారాములపై ఉంచి శ్రీరామ నామస్మరణల నడుమ మాంగల్యధారణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ వేడుకలకు వార్డు ప్రజలు భారీగా తరలి వచ్చి సీతారాములను దర్శించుకున్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జ్యోతి కరుణాకర్, సుంకరి సైదులు, శివరాత్రి శ్రీను, కొడిదల భిక్షం, బైరబోయిన జోగయ్య, శిరంశెట్టి సైదులు, నగేష్, నాగరాజు, శంకర్, జానయ్య, సైదులు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రజాయుద్ధ నౌక గద్దరన్న ఘనంగా76వ జయంతి

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 6/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గిరిజన విద్యార్థినులు వికలాంగులు, ఆటో డ్రైవర్లు మరియ భద్రాద్రి జిల్లా యువసేన అధ్యక్షులతో చింతల




చెరువు. ఎర్నెస్ట్మరియు గాంధీపథం ఆద్వర్యంలో ఆదివారం పోస్ట్ ఆఫీస్ సెంటర్లోముందుగా శాంతి పావురాన్ని ఎగరవేసి తరువాత కేక్ కట్ చేసి అనంతరం మాట్లాడుతూ. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామన్నారు తరువాత.గాంధీపథం గెర్షము మాట్లాడుతూ మెట్టమొదట తెలంగాణ 1969 మూడు నుంచి ఉద్యమ నేత మన ప్రజా యుద్ధ నౌక గద్దరన్నఆటలతో పాటలతో ప్రజల్ని చైతన్య పరిచిన నేత మన తెలంగాణ గద్దరన్న ఆశయాలు నెరవేర్చాలంటే పద్మశ్రీ అవార్డు ఇవ్వాలి లేని పక్షం లో అమర్ రహే హర్తాని చేస్తాము ఈ సమావేశం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గద్దరన్న యూత్ ప్రెసిడెంట్ చింతల చెరువు. ఏర్నష్ మరియు గాంధీపనం జిల్లా అధ్యక్షులు గెర్షోము, అల్లు. దీపు, నరేందర్ వడ్డి, జ్ఞానవినోదిని, సిహెచ్. ఎలిజబెత్, సి. అనూష తదితరులు పాల్గొన్నారు.




## వైభవంగా సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 6)సూర్యాపేట:శ్రీరామ నవమి పర్వదినం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని 44వ వార్డులో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణ మంటపంపై రాములోరి కళ్యాణాన్ని వైభవంగా జరిపించారు.మధ్యాహ్నం జీలకర్ర బెల్లం సీతారాములపై ఉంచి శ్రీరామ నామస్మరణల నడుమ మాంగల్యధారణ కార్యక్రమాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ వేడుకలకు వార్డు ప్రజలు భారీగా తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## శ్రీరాముల కళ్యాణ మహోత్సవం

భక్తి, విలాసం, సంప్రదాయ పరమోన్నతం జర్నలిస్ట్ పద్మారావు కాపు



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్శ్రీరాముల కళ్యాణం అనేది హిందూ ధార్మిక సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన, ఆధ్యాత్మికతతో నిండి ఉన్న ఘట్టం.శ్రీరాముడు మరియు సీతాదేవి వివాహాన్ని ఆవిష్కరించే శుభ ఘట్టం.ఈ కళ్యాణం ముఖ్యంగా చైత్ర మాసంలో, శ్రీరామ నవమి సందర్భంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించబడుతుంది.ఈ సందర్భాన్ని దేశవ్యాప్తంగా,ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో అత్యంత ఘనంగా జరుపుకుంటారు.ఆధ్యాత్మిక ప్రాముఖ్యత:-శ్రీరాముల కళ్యాణం అనేది రామాయణ కథనంలో ముఖ్యమైన ఘట్టం. శ్రీరాముడు %-% ధర్మస్వరూపుడు, సీతాదేవి %-% లక్ష్మీదేవి అవతారము. వారి కలయిక ద్వారా జగతికి ధర్మ మార్గం తెలియజేయబడింది. ఈ కళ్యాణం ద్వారా గృహస్థ ఆశ్రమ ధర్మం యొక్క మహత్త్వం చాటబడుతుంది.ఉత్సవ సందర్భం:-శ్రీరాముల కళ్యాణ మహోత్సవం ముఖ్యంగా భద్రాచలం, అయోధ్య, రామేశ్వరము వంటి క్షేత్రాలలో విశేషంగా జరుపుకుంటారు. భద్రాచలంలో కళ్యాణోత్సవం రోజున లక్షలాది మంది భక్తులు శ్రీరాముని మరియు సీతమ్మవారి కల్యాణాన్ని ప్రత్యక్షంగా చూసేందుకు హాజరవుతారు.ఈ వేడుకలో వేదఘోషలు, మంగళవాయిద్యాలు,పూల అలంకరణలు, ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయి.సాంప్రదాయ విలువలు:-ఈ కళ్యాణోత్సవం ద్వారా మన పూర్వీకుల సంప్రదాయాల గొప్పతనాన్ని యువతకి పరిచయం చేయవచ్చు. గృహస్థ ఆశ్రమంలో ఉండే బాధ్యతలు, కుటుంబ జీవితం లో ఉండే పరస్పర గౌరవం, ధర్మ నిష్ఠ వంటి విలువలు ఈ కళ్యాణ ఘట్టం ద్వారా మనకు బోధపడతాయి.ముగింపుశ్రీరాముల కళ్యాణం అనేది ఒకదశలో ఆధ్యాత్మిక ఉల్లాసం, మరోదశలో సామాజిక ఏకత యొక్క ప్రతీక. ఇది భక్తి పరవశంలో మునిగిపోయే అపూర్వ అనుభూతి.ప్రతి ఒక్కరూ జీవితంలో ఒక్కసారైనా ఈ కళ్యాణోత్సవాన్ని ప్రత్యక్షంగా చూసి ఆ దివ్య అనుభూతిని పొందాలని కోరుకుందాం.



## పెండ్యాల గ్రామంలో ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్ పెండ్యాల గ్రామంలో ఘనంగా జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు.ఈ పవిత్రమైన కార్యక్రమంలో ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు జగన్ మోహన్ రెడ్డి,మహేందర్ రెడ్డి,మంత్రులు బాలరాజు,విజేందర్ రెడ్డి,నరేందర్ రెడ్డి,సంజీవ్ రెడ్డి, రాజేష్,రామకృష్ణ రెడ్డి పాల్గొని స్వామీ వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఈ కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో సత్తి లక్ష్మారెడ్డి దంపతులు నిర్వహించారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ ఉత్సవాన్ని విజయవంతంగా చేసినందుకు నిర్వాహకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## చర్ల మండలంలో రంగ రంగ వైభవంగా రాములోరి కళ్యాణం



ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఘనంగా అభిజిత్ సుముహూర్తమున శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా రామనామ స్మరణతో చర్ల మండలం ఆర్ కొత్తగూడెం, సత్యనారాయణపురం, ఆయిల్ బంక్ రామాలయం, పాత చర్ల అభయాంజనేయ స్వామి ఆలయం, లింగాపురం పాడు ఆలయం, మొగళ్ళపల్లి కొత్తూరు రామాలయం, కొత్తపల్లి రామాలయం, గొమ్ముగూడెం రామాలయాలలో ఘనంగా సీతారాముల ఘనంగా జరిగింది వీధి వీధినా పానకం వడపప్పు భక్తులకు వితరణ చేశారు.ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండి ఆరోగ్యంగా జీవించడానికి లోక రక్షకుడైన శ్రీ సీతారామచంద్రమూర్తి కృప కలగాలని ఆయనని భక్తులు వేడుకున్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి.శ్రీకాంత్ రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం కొలను గుడ గ్రామంలో సీతారాముల కల్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులందరి సహకారంతో గ్రామస్తులు అందరి సహకారంతో ఈ కళ్యాణోత్సవం జరగడం, గ్రామ పెద్దలు బండ రాజు, బండ వేణుగోపాలకృష్ణ, మాజీ సర్పంచ్ గీత గణేష్,కరె బాలకృష్ణ, బండ శ్రీనివాస్ ఉపసర్పంచ్, బండ మల్లేష్ ట్రాక్టర్, వేల్పు శేఖర్ యాదవ్, బండ జగన్, బండ శ్రీనివాస్ అలియాస్ లడ్డు ,వేల్పుల సురేష్ యాదవ్ , మదునూరి రవీందర్, వీ మహేష్ యాదవ్ ,రాసూరి కరణ్, సోమ రాజు, సోమజగన్ ,పోతురాజు మహేందర్ గౌడ్ , బండ మహేందర్, రాసూరి శ్రీకాంత్, ఎ.కరుణాకర్, ఎ.శేఖర్, గౌర శేఖర్ , రాసూరి ,శ్రీధర్,పోతురాజు శేఖర్ గౌడ్ వేల్పుల మహేందర్ యాదవ్ , ,బండ రాము ,గౌర శ్రీనివాస్, రాసూరి వేణు,పోతురాజు ప్రశాంత్ గౌడ్,బూడిద శ్రీశైలం, బూడిద శ్రీకాంత్, ప్రశాంత్, వేల్పుల కిషోర్ యాదవ్ ,బండ అభిరామ్ ,బండ రిషికేష్ , వేల్పుల లడ్డు యాదవ్ ,గ్రామస్తులు అందరూ పాల్గొని ఈ. శ్రీరామనవమి పండుగ సందర్భంగా సీతారాముల కళ్యాణం మహోత్సవానికి విచ్చేసిన భక్తులందరికీ శ్రీరామ శ్రీరామనవమి విజయవంతం చేశారు .

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి...

శివాజీ యూత్ క్లబ్ కన్వీనర్పడాల రవిందర్ గౌడ్



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం దేశ భవిష్యత్తంతా యువత చేతుల్లోనే ఉందని, మత్తు పదార్థాలకు, మతోన్మాదానికీ యువత దూరంగా ఉండాలని శివాజీ యూత్ క్లబ్ కన్వీనర్ పడాల రవిందర్ గౌడ్ పేర్కొన్నారు. స్థానిక శివాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న పడాల రవిందర్ గౌడ్ మాట్లాడుతూ మతోన్మాదం, మత్తు పదార్థాల వినియోగం - సామాజంపై వాటి దుష్పరిణామాలు, దుష్ప్రభావాలు అనే అంశంపై మాట్లాడారు.ప్రస్తుతం దేశంలో ప్రమాదకర స్థాయిలో మతోన్మాదంతో పాటుగా మత్తు పదార్థాల వినియోగం ఉన్నాయని చెప్పారు.యువత వీటికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు.ఈ సందర్భంగా పడాల రవీందర్ గౌడ్ మాట్లాడుతూదేశ భవిష్యత్తంతా యువత చేతుల్లోనే ఉందని, దేశాన్ని పట్టి పీడీస్తున్న సమస్యలు అవినీతి, లంచగొండితనం, నిరక్షరాస్యత ,నిరుద్యోగం ,ఉగ్రవాదం, రాజకీయం,మాదక ద్రవ్యాల వినియోగం తదితర అంశాల ప్రభావం విపరీతంగా ఉందని ఆయన అన్నారు ఇటీవల కాలంలో రాష్ట్రంలో మత్తు పదార్థాల వినియోగం ఎక్కువగా ఉందన్నారు.వీటి జోలికి వెళ్లి యువత తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పడాల రవిందర్ గౌడ్ కోరారు.



## శ్రీశ్రీశ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బోయిన వేణు..

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మంపాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు%ఢ%నాగరాణి దంపతులు. కార్యక్రమంలో నంబూరి నరేష్ తీగ రమణయ్య సురేపల్లి రామారావు ఎన్నపోయిన శీను పతానపు నాగయ్య తీగ వెంకటేశ్వర్లు తీగ గణేష్ బోయిన బలరాం ఎస్కే హుస్సేన్ దేగల రోశయ్య దేగల వేణు లింగ వేణు గాల వీరబాబు బోయిన రేణుకా రావు తదితరులు పాల్గొన్నారు



## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామములో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా దేవాలయ కమిటీ ఉత్సవ కమిటీ బాల భక్త సమాజం గ్రామ పెద్దల భక్తుల సమక్షంలో నిర్వహించడం జరిగింది వేద పండితులు భాస్కరాయని శ్రీనివాస శర్మ మాట్లాడుతూ శ్రీరాముని జీవిత విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం. రామాయణం కేవలం ఒక ఇతిహాస కథ కాదని,అది జీవన సారాంశాన్ని, కుటుంబ వ్యవస్థ విలువలను ప్రతిబింబించే మహాకావ్యం అని అన్నారు అంతకుముందు ఎదుర్కొల్ల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో కన్నులపండువగా జరిగింది. ఈ మహోత్సవం సందర్భంగా దేవాలయ ప్రాంగణం అందంగా అలంకరించబడింది. అభిజిత్ లగ్నంలో జరిగిన ఈ కళ్యాణ ఘట్టం లో జీలకర్ర బెల్లం తలపై పెడుతూ, సంప్రదాయాలను పాటిస్తూ వేడుక సాగింది. దేవాలయ కమిటీ చైర్మన్ దాచేపల్లి మనోహర్ మాట్లాడుతూ కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారని అన్నారు. ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేశారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అనంతరం అన్న ప్రసాదాలు భక్తులకు అందజేశారు అదేవిధంగా సోమవారం రోజున 8 గంటలకు హనుమత్ సేవా సాయంత్రం 6 గంటలకు మహా ప్రసాదం పూజా కార్యక్రమం రాత్రి 7 గంటలకు పొన్నసేవ అనంతరం ప్రసాద వితరణ రాత్రి 8 గంటలకు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించబడునని తెలియజేశారు. అదేవిధంగా సోమవారం రోజున ఉదయం తెల్లవారుజామున 3 గంటలకు రంగా హెూమము దిష్టి కుంభము రథోత్సవము చిరుతల కోలాటం నిర్వహించబడును తెలియజేశారు. ఉదయం 10 గంటలకు చక్రస్నానము వసంతోత్సవములు అనంతరం స్వామివారి మహానివేదన హారతి స్వామి వారి తీర్థప్రసాదాలుఈ యొక్క కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క స్వామివారి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్వామి వారి కృపకు పాత్రులు కావాల్సిందిగా దేవాలయం వారు కోరారు ఈ యొక్క కార్యక్రమంలో వేద పండితులు దేవాలయ కమిటీ వారు ఉత్సవ కమిటీ వారు బాల భక్త సమాజం గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు

## ఘనంగా ఉద్యమ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పోలేపాక భాస్కర్ పుట్టినరోజు వేడుకలు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):వరంగల్ తూర్పు ఉర్సు-హరిజనవాడ 41వ డివిజన్లో బిఆర్ఎస్ నాయకుడు పోలేపక భాస్కర్ జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ ఇన్చార్జి తుమ్మరపల్లి రమేష్,సోషల్ మీడియా ఇన్ఛార్జ్ మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.అనంతరం తుమ్మరపల్లి రమేష్,మహమ్మద్ ఆలీ కేక్ కటింగ్ చేయించి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం బాణసంచలు,టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో,20వ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ ఇక్బాల్,బజ్జూరి రవి, మంద సతీష్,బొల్లం సంజీవ,లక్క సురేందర్,మహమ్మద్ అజర్,మహమ్మద్ షారఫాద్దీన్,గొర్రె చేరాలు, మహమ్మద్ ఫకీర్,మహమ్మద్ సరఫాద్దీన్, మహమ్మద్ అజీజ్, మహమ్మద్ ఫకీర్, కార్ శ్రీపాల్,మైదం బాలు,మైదం ,వనపర్తి నరేష్,మైదం వంశీ,మైదం అరవింద్,మైదం వివేక్,మైదం బన్నీ,మైదం ప్రభాకర్, పిల్లలు మరియు కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.







## “ఘనంగా శ్రీరామనవమి వేడుకలు”

“బండిపాడు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం”

ఇల్లందు నియోజక వర్గం/ప్రజా గొంతుక న్యూస్:ఇల్లందు నియోజకవర్గ పరిధిలో కామేపల్లి మండలం బండిపాడు గ్రామం పొలిమేరలో ఉన్నటువంటి శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం లో భక్తులు భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలను అద్భుతంగా నిర్వహించడం జరిగింది తదనంతరం బండిపాడు శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని భక్తులు విజయవంతం చేశారని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శ్రీ సీత రామచంద్రస్వామి ధర్మసంస్థాపన కోసం న్యాయం ధర్మం సత్యంగా ఎలా ఉండాలో ఈ మానవాళికి ప్రబోధించారని కమిటీ సభ్యులు పేర్కొన్నారు

## జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు...

– తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి. శ్రీకాంత్



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం శ్రీరాముడి జన్మదినమైన ఛైత్రశుద్ధ నవమిని హిందువులు అత్యంత వేడుకగా జరుపుకునే శ్రీరాముడు పండుగ, శ్రీ సీతారాముల కళ్యాణం శ్రీరామ నవమి రోజున అంగరంగ వైభవంగా సీతాముల కళ్యాణం జరుపుతారని, నేడు శ్రీరాముల కళ్యాణం సుఖ సంతోషాలతో జరుపుకోవాలని, సీతారాముల పవిత్ర బంధం, తరతరాలకు ఆదర్శమైనదని, సీతారాముల ఆశీస్సులు, జిల్లా ప్రజలు, రైతులపై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో విజయం సాధించే దిశగా ముందుకు వెళ్లాలని మనసార కోరుకుంటూ... రంగారెడ్డి జిల్లా ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కళ్యాణం కమణీయం...

కుల్కచర్లలో వైభవోపేతంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం.

అంబరాన్నంటిన శ్రీరామనవమి వేడుకలు.లోక కళ్యాణమే సీతారాముల కళ్యాణం

రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో శ్రీ హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో శ్రీ రామనవమి వేడుకలు అంగరంగ మహా వైభవోపేతంగా నిర్వహించారు.దేవాలయం భక్తజన రామనామ స్మరణతో మారుమ్రోగింది.శ్రీ ఆంజనేయ ఆలయ కమిటీ సభ్యులు మరియు ప్రధానార్చకులు పాండరయ్య,వసంతయ్య ఆధ్వర్యంలో మూలమూర్తులకు ప్రాతఃకాల సేవాకాలం,ఆరాధనలతో మొదలైన వేడుకలు ధ్వజారోహణ,ఎదుర్కోల్లు ఉత్సవం,మండప ప్రవేశం,గణపతి పూజతో సీతారాముల కళ్యాణోత్సవం ప్రారంభమైనది.వేద పండితుల మంత్రోచ్ఛారణలు,భక్తుల రామనామ సంకీర్తనల నడుమ సుముహూర్తం జరిగింది.అనంతరం పుష్పమాలాంకరణ,కన్యాదానం, సీతారాముల గోత్ర ప్రవరలు, అక్షితారోపన,అష్టోత్తర శతనామార్చన,మహా భోగము, మహా నీరాజనము,మహా మంత్ర పుష్పము,అద్భుతమైన రీతిలో వైదిక పూజా క్రతువులను నిర్వహించారు.కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు,లోకాభిరాముడు అయిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని దిగ్విజయంగా నిర్వహించడం గొప్ప విషయం అన్నారు.రాముడి కృపాకటాక్ష వీక్షణాదులతో భక్తులు భోగభాగ్యాలు సుఖశాంతులతో వర్ధిల్లుతున్నారని తెలిపారు.లోక సంరక్షణ,లోక కళ్యాణమే సీతారాముల కళ్యాణం అని,సకల ధర్మాలకు రాముడే నిదర్శనమని అన్నారు.మానవాళికి ఆదర్శమూర్తియను రాముడి గుణగణాలను కీర్తించారు.తర్వాత డీసీసీ ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి మాట్లాడుతూ కన్నుల పండువగా జరిగిన శ్రీ రామ నవమి వేడుకలను నిర్వహించిన ఆంజనేయ దేవాలయ కమిటీ సభ్యులకు,అర్చకులకు,సహకరించిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.అర్చకులు మహాదాశీర్వచనం అందించగా మార్వాడి సోదరులు అన్నప్రసాద వితరణ జరిపారు.ఈ పూజా కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు, ప్రజలు,మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయంలో వికృత విధ్వంసం...

రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డిసామాజిక కార్యకర్త



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకులల్ల వీరేశం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రకృతిని ధ్వంసం చేస్తూ ప్రభుత్వం సృష్టించిన బీభత్సం ప్రజల్ని విస్తు పోయేలా చేసింది. జీవ వైవిధ్యానికి ప్రతీకగా నిలిచే హెచ్ సియూ భూములను కాంక్రీట్ జంగిల్ గా మార్చే కుట్రకు ప్రభుత్వం తెరలెపింది.ఈ భూములు మావే అని , జీవావరణాన్ని, పచ్చని ప్రకృతిని నాశనం చేయొద్దని పోరాడుతున్న విద్యార్థులపై ప్రభుత్వం లాఠీ ఝులిపించింది. ఎందరో సెలబ్రిటీలు తమ నిరసన ప్రకటించారు. లక్షలాది మంది పౌరులు ఆన్లైన్లో పిటిషన్ పై సంతకం చేసి ప్రభుత్వాన్ని నిలదీశారు.చివరకు సుప్రీంకోర్టు జోక్యంతో సమస్య తాత్కాలికంగా సద్దుమణిగినా ప్రభుత్వం ముందుకు వెళ్లే ఆలోచనలో ఉన్నట్టు తోస్తోంది.అభివృద్ధి జరగాలంటే ప్రకృతి విధ్వంసం జరగాల్సిందేనా..? భూములు అమ్మకపోతే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేమా? అసలు ఈ భూములు ఎవరివి? వీటిపై ఎవరికీ అధికారం ఉంది? ప్రభుత్వ భూములంటే ప్రజలవి కావా ? ప్రజలకు చెందిన స్థిరాస్థులు అభివృద్ధి పేరుతో అమ్మడం సబబేనా ? ప్రభుత్వం పరిశ్రమలకి భూములు ఇవ్వడం కొత్తేమి కాదు. ప్రతి ప్రభుత్వం భూములు అమ్మి సొమ్ము చేసుకోవడం , పరిశ్రమలకి పచ్చని నేలని ఇవ్వడం ఆనవాయితీగా మారింది .. అయితే మహానగరం మధ్యలో పచ్చని చెట్లతో , ఎన్నో జీవరాశులకు ఆవాసంగా ఉన్న,దానికి తోడు కొన్ని దశాబ్దాలుగా లక్షల మంది విద్యార్థులకి ఉత్తమ భోదన అందించిన విశ్వవిద్యాలయం భూమిని అమ్మడం సమంజసమేనా?ఒకవైపు పచ్చని చెట్లు ఉన్న ప్రాంతాలని కాంక్రీట్ కట్టడాలుగా మారిస్తే, జీవ వైవిధ్యత దెబ్బతింటుందని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు.మరో పక్క ప్రభుత్వాలు ఓటు బ్యాంక్ రాజకీయాలు, అభివృద్ధి పేరుతో ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతున్నాయి.ఇప్పటికే హైదరాబాద్ నగరంలో నీటి వనరులైన ఎన్నో చెరువులను ధ్వంసం చేశాం. అనేక చెట్లను నరికేశాం.పచ్చిక బయళ్లను మన ఆడంబరాలు కోసం వాటి సహజత్వాన్ని కోల్పోయేలా చేశాం. నేడు మహానగరం కాంక్రీట్ జంగిల్ గా మారింది. ఇక్కడ స్వచ్ఛమైన గాలి దొరకడం గగనమై పోయింది.ఇప్పటికైనా ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వెనక్కు తగ్గి, పచ్చని పర్యావరణాన్ని పరిరక్షించాలి. ప్రకృతికి హాని చేయని రీతుల్లో అభివృద్ధి జరగాలి.అలాగే ప్రజలు బాధ్యత తీసుకోవాలి.లేదంటే భవిష్యత్తు తరాల ముందు మనం తలదించుకునే పరిస్థితి రావడం ఖాయం ..

# ఘనంగా శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం...



శేరిలింగమపల్లి ప్రతినిది, ఏప్రిల్ 06 (ప్రజాగొంతుక) : శ్రీరామనవమిని పురస్కరించుకొని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా జరిపించారు. ఈ కల్యాణ మహోత్సవానికి శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్బంగ డివిజన్ పరిధిలోని హుడాట్రేడ్ సెంటర్ లోని రామాలయం,ఎంఐజి,పాపిరెడ్డి కాలనీ, ఆదర్శ్ నగర్, బాపునగర్, నల్లగండ్ల హుడా కాలనీలలో నిర్వహించిన కల్యాణోత్సవంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కుటుంబ సభ్యులు అనిరుద్ యాదవ్,జాగృతి సీతరాములకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్బంగా రాగం కుటుంబ సభ్యులు ప్రజలందరికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఆ సీతారాముల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కళ్యాణమహోత్సవంలో సీనియర్ నాయకులు మిర్యాల రాఘవరావు, మాజీ కౌన్సిలర్ సోమదాస్, రవీందర్ రావు, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పవన్, మహేష్, పురం విష్ణు వర్దన్ రెడ్డి, కృష్ణ రెడ్డి, కే రాంచందర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, వార్డ్ మెంబర్ రాంబాబు, రాజ్ కుమార్, విజయ్, మహేందర్ సింగ్, హుడా ట్రేడ్ సెంటర్ రామాలయ కమిటీ మెంబర్స్, తదితర ఆలయ కమిటీ మెంబర్స్, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో వైభవోపేతంగా శ్రీసీతారాములవారి కల్యాణోత్సవం...



శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 06 (ప్రజాగొంతుక) : సీతారాముల దయతో మీ ఇంటిల్లిపాది ఆనంద ఆరోగ్యాలతో చల్లగా ఉండాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో పలు డివిజన్ లలోని కాలనీలల్లో నిర్వహించిన శ్రీ సీత రాముల కల్యాణానికి జగదీశ్వర్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల,మియపూర్ డివిజన్ సాయి బాబా ఆలయం,మియపూర్ గ్రామం,చందానగర్ డివిజన్ దీప్తిశ్రీ నగర్,మియపూర్ డివిజన్,మాదాపూర్ డివిజన్ సుభాష్ చంద్ర బోస్ నగర్ లలో నిర్వహించిన కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వ్హయించారు.ఈ సందర్భంగా శ్రీరాముడు పాటించిన ధర్మం,అందించిన సుపరిపాలన మనకు ఆదర్శం,లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరం అని,ప్రజల మాటకు విలువనిచ్చిన పాలనతో ఆనాడే ప్రజాస్వామ్య ప్రాధాన్యతను తెలియజేసాడు శ్రీ రామచంద్రుడు అని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ గౌస్,వీరేందర్ గౌడ్,సునీత ప్రభాకర్ రెడ్డి,ఉరిటీ వెంకట్ రావు,కట్ల శేఖర్ రెడ్డి,కృష్ణ గౌడ్,డాక్టర్.దశరథ్,మన్నెపల్లి సాంబశివరావు,మోహన్ ముదిరాజ్,యలమంచి ఉదయ్ కిరణ్,భరత్,కార్తిక్ గౌడ్,సురేందర్,విజేందర్ రెడ్డి,విజయ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరి పైన ఆ శ్రీరాముడి కృప ఉండాలి : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 06 (ప్రజాగొంతుక) : శ్రీరామ నవమి పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్ లలోని ప్రాంతాలలో వైభవోపేతంగా నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవాల్లో ఆయా డివిజన్ ల కార్పొరేటర్లలు ,బిఆర్ఎస్ కార్యకర్తలు,నాయకులతో కలిసి స్థానిక శాసన సభ్యులు ఆరెకపూడి హాజరయ్యారు.శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హుడా ట్రేడ్ సెంటర్ , పాపిరెడ్డి కాలనీ ,సురభి కాలనీ ,దూబే కాలనీ,మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీల, ఆర్ డి బి కోకనట్ అపార్ట్మెంట్స్,చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ లో గల శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానంలో, ఫ్రెండ్స్ కాలనీ లో గల సాయి కీర్తి ఎస్టేట్స్ అపార్ట్మెంట్స్ కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడ ,హాఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హాఫీజ్పెట్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో ,గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల, నవోదయ కాలనీ, సాయి వైభవ్ కాలనీ కల్యాణోత్సవంలో హాజరయ్యారు.ముందుగా శాసన సభ్యులు గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికి శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శ్రీరామ నవమి పర్వదినం న ప్రజలు అందరూ సుఖ శాంతులతో గడపాలని ఆకాంక్షించారు. అదేవిధంగా. శ్రీరామ నవమి, సీతా రామ కళ్యాణం.వివాహము ఎలా జరగాలో నేర్పి చూపించిన అవతారము శ్రీ రామ అవతారము.రామచంద్రమూర్తి అవతార పరిసమాప్తి జరిగి ఉండవచ్చు. రామనామ వైభవము మాత్రము అలా ఉండిపోయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, రఘునాథ్ రెడ్డి, చంద్రశేఖర్, శర్మ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎల్లం నాయుడు, హర్ష, ప్రదీప్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాముడు చూపించిన ధర్మమార్గంలో పయనిద్దాం : గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 06 (ప్రజాగొంతుక) : శ్రీరామనవమి పురస్కరించుకొని గచ్చిబౌలి పరిధిలోని నల్లగండ్ల లో గల అపర్ణ సైబర్ జోన్,అపర్ణ సరోవర్ జెనిత్,నవోదయ కాలని,మంజీర డైమండ్ హిట్స్, గోపనపల్లి తండా, గోపనపల్లిలో నిర్వహించిన శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహొత్సవాల్లో ఆదివారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తదితర ఆలయ కమిటీ సభ్యులు, తదితర కాలనీ అసోసియేషన్ సభ్యులు వారిని శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరాముడి జీవితం ఆచరణీయమని దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం ఆవిర్భవించిన అవతారమే శ్రీరామ అవతారం అని అన్నారు. శ్రీరాముడి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు.శ్రీరామనవమి ప్రజలందరి జీవితాల్లో ఆయురారోగ్యాలు, సుఖశాంతులు నింపాలని ఆకాంక్షించారు. రాముడు చూపించిన ధర్మమార్గం వైపు మనల్ని నడిపిస్తూ కుటుంబం, సమాజం, దేశం పట్ల మన కర్తవ్యాలను,బాధ్యతలను గుర్తు చేసే ఉత్సవమని పేర్కొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో అపర్ణ సైబర్ జోన్,అపర్ణ సరోవర్ జెనిత్,నవోదయ కాలని,మంజీర డైమండ్ హిట్స్, గోపనపల్లి తండా, గోపనపల్లి గ్రామం వాసులు, భక్తులు, పిల్లలు, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,స్థానిక నేతలు, కార్యకర్తలు,పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం..చౌడాపూర్ లో ఘనంగా వేడుకలు



ప్రజా గొంతుక,చౌడాపూర్:వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి,లాల్ కృష్ణ అద్వానీ లచే 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీ స్థాపించబడింది.అటల్ బిహారీ వాజ్‌పేయి భాజపా తొలి అధ్యక్షుడిగా నియమించబడ్డాడు.అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ పార్టీ వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందనీ,ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ అధ్యక్షులు బందయ్య,చౌడాపూర్ మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్,రామాంజనేయులు,మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు వెంకటేష్,మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మాసయ్య,మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు రమేష్,కొత్తపల్లి సీనియర్ నాయకులు రామచంద్రయ్య,ఆంజనేయులు,అశోక్,చాకల్ పల్లి సంతోష్,సురేష్,శంకర్ నాయక్,జయరాం నాయక్,బాల్రాజ్,జనార్ధన్,నర్సింలు,రఘు,చెన్నయ్య,రాము,కృష్ణ గౌడ్,చెన్నప్ప,పాండు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ డివిజన్ లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు....



శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 06 (ప్రజాగొంతుక) : శ్రీరామ నవమి పురస్కరించుకొని కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ ఏ బ్లాకు, రాజా రాజేశ్వరి నగర్, ఓయూ ప్రొఫెసర్ కాలనీ, గోల్డెన్ తులిప్ కాలనీ, జనార్ధన్ హిల్స్ కాలనీలలో జరుగుతున్న సీతారామ కళ్యాణ మహొత్సవ వేడుకలలో కార్పొరేటర్ హమీద్ పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారామచంద్రుల వారికీ ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, ప్రతి ఒక్కరికి శ్రీరామ నవమి పండుగ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కల్యాణ మహొత్సవంలో సుద్దపల్లి విజయ్ కృష్ణ, జే. బలరాం యాదవ్, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్, సంతోష్, అజయ్, కొండల విద్యా సాగర్ రెడ్డి, ముప్పా రమణ, విజయ్ శర్మ, పూదోట సౌరయ్య, మద్దిలేటి, శివాజీ, మను సింగ్, కోతి శంకర్, గోపి కృష్ణ రావు, అరుణ్, ఓబుల్ రెడ్డి, శ్రీకాంత్, అజిత్ రెడ్డి, సురేష్, తిరుపతి రావు, సంతోష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు...

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి ఇరుకల్ల వీరేశం ఓదెల మండలం గుంపుల గ్రామంలోని రామాలయంలో శ్రీ. సీత రామస్వామి వారి కళ్యాణ వేడుకలను తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగ ఎమ్మెల్యే విజయరమణ రావు గారికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు మరియు ఆలయ అర్చకులు. ఈ కార్యక్రమంలో భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సద్దలోని పల్లి గ్రామంలో రంగ రంగ వైభవంగా రాములోరి కళ్యాణం.

జోగులాంబ గద్వాల జిల్లా మల్లకల్ మండల పరిధిలోని సద్దలోని పల్లి గ్రామంలో ఘనంగా అభిజిత్ సుముహుర్తమున శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థానంలో సీతారాముల కళ్యాణం ఘనంగా దొరుకుతూ... వీధి వీధినా అన్నదాన భోజనం అన్నదాత మల్లక్క గారి కృష్ణయ్య తండ్రి మల్లక్క గారి క్రి అన్న ఈ కార్యక్రమం తో పాటు పానకం వడపప్పు భక్తులకు వితరణ చేశారు.ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండి ఆరోగ్యంగా జీవించడానికి లోక రక్షకుడైన శ్రీ సీతారామ చంద్రమూర్తి కృప కలగాలని ఆయనని భక్తులు వేడుకున్నారు.




## ఘనంగా 45 వార్డు లో
## శ్రీరామ నవమి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్,( ఏప్రిల్ 6)సూర్యాపేట:జిల్లా కేంద్రంలోని 45 వ వార్డు రామలింగేశ్వర థియేటర్ చౌరస్తా లో శ్రీరామనవమి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేదపండితులు జూనుతుల శ్రీనాధ శర్మ ఆధ్వర్యంలో మంత్రోచ్చారణల మధ్య సీతారాముల కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యులుజి, జగదీశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక వ్యాపారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, వాసవి క్లబ్, లయన్స్ క్లబ్ సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణం తిలకించారు. వచ్చిన అతిధులను ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు గండూరి కృపాకర్, రాజ్యసభ మాజీ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మారి పెద్ది శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీనివాస రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, పెద్దిరెడ్డి గణేష్, మిర్యాల కృష్ణమూర్తి, కొసమ శ్రీనివాస్, బండారు యాదగిరి, నల్లపు శ్రీనివాస్, ఎలగందుల సుదర్శన్, కూరెళ్ల ప్రహ్లాద చారి, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## లెంకలపల్లి గ్రామంలో ఘనంగా
## శ్రీ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో ఘనంగా శ్రీ శ్రీ సీతారాముల కళ్యాణమహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.శ్రీశ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవ పేత%శీ%గ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని
దిగ్విజయంగా నిర్వహించడం గొప్ప విషయం. రాముడు కృపాకటాక్ష విక్షనాధులతో,వర్ధిల్లుతున్నారని శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవ దేవాలయంలో స్వామివారికి తీర్థప్రసాదాలు ఘనంగా సత్కరించి అన్నదాన కార్యక్రమం భక్తులకు సమర్పించడం జరిగిందనిఅర్చకులు తెలిపారు. లోక సంరక్షణ ,లోక కళ్యాణమే సీతారాముల కళ్యాణం, సకల ధర్మాలకు రాముడే నిదర్శనమని అన్నారు.ఆంజనేయ దేవాలయ కమిటీ సభ్యులకు అర్చకులకు సహకరించి న భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవానికి వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు వివిధ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కమిటీ సభ్యులకు,గ్రామ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.



## సీతారాముల కళ్యాణోత్సవంలో
## పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక,చౌడాపూర్: చౌడపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవాన్ని నిర్వహించిన ప్రతి ఒక్కరికి అభినందనలు.ఆధ్యాత్మిక దైవచింతలలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అయన అన్నారు.అనంతరం ఆయనను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించడం జరిగింది.రామయ్య పెళ్లిని తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తుల తరలివచ్చారు.భక్తులు సీతారాముల పాదాలపై తలంబ్రాలు వేసి ఆశీర్వాదాలు పొందారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని విధాలుగా అరేంజ్మెంట్స్ చేశారు.అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్,యువ నాయకులు మఠం రాజశేఖర్,ఉపాధ్యక్షులు శ్రావణ్,కమిటీ సభ్యులు బందయ్య,నరేష్,రాజేష్, సంపత్,శ్రీకాంత్ టీచర్,బ్రహ్మం,అశోక్, మరియు చౌడాపూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎరుకలి కృష్ణయ్య ముదిరాజ్,మాజీ ఉప సర్పంచ్ శివకుమార్,మాజీ అధ్యక్షులు రమేష్,బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు బందయ్య,సత్తయ్య,కృష్ణయ్య, నర్సింలు,రాములు,చాకలి యాదయ్య, రమేష్,పురోహితులు ప్రదీప్,గ్రామ పెద్దలు,యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు లో ఘనంగా సీతారామ కళ్యాణం

ప్రజా గొంతుక / మల్యాల మల్యాల మండలం ముత్యంపేట కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ ఆవరణంలో శ్రీరామ నవమి సందర్బంగా ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.





## కళ్యాణం కమణీయం...

మరికల్ లో వైభవోపేతంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం.

అంబరాన్నంటిన శ్రీరామనవమి వేడుకలు.లోక కళ్యాణమే సీతారాముల కళ్యాణం



ప్రజా గొంతుక,చౌడాపూర్ :వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం లోని వివిధ గ్రామాలలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల పరిధిలోని మరికల్ గ్రామంలో రామాలయ దేవాలయ ప్రాంగణంలో శ్రీ రామనవమి వేడుకలు అంగరంగ మహా వైభవోపేతంగా నిర్వహించారు.దేవాలయం భక్తజన రామనామ స్మరణతో మారుమ్రోగింది. హిందూ సంఘాల నాయకుల మరియు పురోహితులు కృష్ణమోహన్ ఆధ్వర్యంలో పుణ్య మూర్తులకు ప్రాతఃకాల సేవాకాలం,ఆరాధనలతో మొదలైన వేడుకలు ధ్వజారోహణ,ఎదుర్కోల్లు ఉత్సవం పూజతో సీతారాముల కళ్యాణోత్సవం ప్రారంభమైనది.వేద పండితుల మంత్రోచ్చారణలు,భక్తుల రామనామ సంకీర్తనల నడుమ సుముహూర్తం జరిగింది.అనంతరం పుష్పమాలాంకరణ,కన్యాదానం, సీతారాముల గోత్ర ప్రవరలు, అక్షితారోపన,అష్టోత్తర శతనామార్చన,మహా భోగము, మహా నీరాజనము,మహా మంత్ర పుష్పము,అద్భుతమైన రీతిలో వైదిక పూజా క్రతువులను నిర్వహించారు.కళ్యాణ మహోత్సవంలో మరికల్ గ్రామ పెద్దలు,యువకులు నాయకులు పాల్గొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు,లోకాభిరాముడు అయిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని దిగ్విజయంగా నిర్వహించడం గొప్ప విషయం అన్నారు.రాముడి కృపాకటాక్ష వీక్షణాదులతో భక్తులు భోగభాగ్యాలు సుఖశాంతులతో వర్థిల్లుతున్నారని తెలిపారు.లోక సంరక్షణ,లోక కళ్యాణమే సీతారాముల కళ్యాణం అని,సకల ధర్మాలకు రాముడే నిదర్శనమని అన్నారు.మానవాళికి ఆదర్శమూర్తియను రాముడి గుణగణాలను కీర్తించారు.అనంతరం అన్న ప్రసాదాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు, ప్రజలు,మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జాడ లేదు..జాగ్రత్తగా ఉండండి

ప్రజాగొంతుక (పాపన్నపేటఏప్రిల్ 6)మండల పరిధి లోని దౌలపూర్ గ్రామంలో పులి సంచారం చేస్తుందని స్థానికులు శనివారం సాయంత్రం అధికారులకు తెలిపారు.ఫారెస్ట్ అధికారులు శనివారం రాత్రి,ఆదివారం ఉదయం స్థానికులతో కలిసి అటవీ ప్రాంతాన్ని పరిశీలించారు.పులిజాడ కనిపించలేదని అధికారులు తెలిపారు.అయినా సరే జాగ్రత్తగా ఉండాలని స్థానికులకు అటవీ శాఖ అధికారులు సూచించారు.

## ఘనంగా పాపన్నపేట జాతర



ప్రజాగొంతుక (పాపన్నపేటఏప్రిల్ 6)పాపన్నపేటలో శ్రీరామనవమి జాతర ఆదివారం వైభవంగా జరిగింది.వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద జోడెడ్ల జోరు నడిచింది.గుట్ట వద్ద మూడు రోజుల పాటు జాతర నిర్వహిస్తారు.గ్రామ శివారులో పాత చెరువు ఒడ్డున ఉన్న ఈ ఆలయం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.మొదటి రోజు ఆదివారం రాతి మెట్ల మీదుగా భక్తులు నడుస్తూ రెండు బండల మధ్య నుండి వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు.సుందరంగా అలంకరించిన ఎడ్ల బండ్లను గుట్ట చుట్టూ ఊరేగించారు.

## భారతీయ జనతా పార్టీ 45వ
## ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.



ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. బచన్నపేట మండలం లోని పోచన్నపేట గ్రామం లో బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామంలో జూకంటి గణేష్ బిజెపి జెండా ఎగురవేశారు , అనంతరం వారు మాట్లాడుతూ, పేదల సంక్షేమమే లక్ష్యంగాఅంత్యోదయ విధానంతో ఏకాత్మక మానవతావాదం ఆచరణగాఆర్థిక, సాంస్కృతిక జాతీయవాదమే సిద్ధాంతంగాసర్వస్ఫూర్తి – సర్వవ్యాపిగా దేశవ్యాప్తంగా నలుమూలల విస్తరించి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా, దేశహితం కోసం పనిచేస్తున్నప్రతియొక్క కార్యకర్తకి, నాయకులకు మరియు మద్దతుదారులకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి,జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గద్ద రాజు, నాయకులు కొక్కలకొండ వెంకటేష్, మెరుగు సాంబయ్య,గద్ద శ్రీకాంత్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ
## సీతారామచంద్రస్వామి కళ్యాణం



ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండ నాగారం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా బచ్చన్నపేట ఎస్సై ఎస్ కే హమీద్ హాజరై ఆయన మాట్లాడుతూ,ఈ ప్రత్యేకమైన పర్వదినం అయిన శ్రీరామనవమి రోజు, రాముని అనుగ్రహంతో ప్రజల జీవితాల్లో కొత్త వెలుగు నిండాలని, సమస్త సమస్యలు తొలగిపోవాలని ఆకాంక్షిస్తున్నా. సీతారాముల శుభాశీస్సులతో ప్రతి ఒక్కరి హృదయం ప్రేమ, కరుణతో నిండి, సమాజ శ్రేయస్సు కోసం ప్రతి వ్యక్తి ఆదర్శంగా జీవించాలి,అని అన్నారు. శ్రీ సీతారాముల కళ్యాణాన్ని జంగిలి రాజు దంపతులు, పల్లపు రామకృష్ణ దంపతులచే పూజారులు జంగిలి ఆంజనేయులు , శ్రీరామ్ శర్మ,లుకళ్యాణం నిర్వహించారు, అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్,లు కొప్పురపు శ్రీనివాస్ రెడ్డి, కవిత రాజనర్సయ్య, డాక్టర్ ఎర్రం రాజు,చల్ల సురేందర్ రెడ్డి, రాపెల్లి జనార్ధన్, డాక్టర్ రాపల్లి చక్రపాణి, జంగిలి స్వామి, ఆరేళ్ల భాస్కర్, నల్ల సత్తిరెడ్డి, కొప్పురపు రాజిరెడ్డి, దామెర సురేష్ తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

